# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక : 278 | హైదరాబాద్ | సోమవారం 24 - 02 - 2025 | పేజీలు - 6 | వెల.4/-


# టన్నెల్ నిండా బురద

- సొరంగం లోపల చిక్కుకున్న వారి పరిస్థితిపై తీవ్ర ఆందోళన
- టీబీఎం నుంచి 400 మీటర్ల వరకు కూరుకు పోయిన మట్టి, ఐరన్ షీట్లు
- నిమిషానికి 3500 లీటర్ల దాకా
- సొరంగంలోకి వస్తున్న ఊటనీరు
- సవాల్‌గా మారిన నీటి తొలగింపు
- 3 రోజులపాటు సహాయక చర్యలు కొనసాగితేనే పరిస్థితి కొలిక్కి!
- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, హైడ్రా ఆధ్వర్యంలో సహాయక చర్యలు
- 2.5 మీటర్ల ఎత్తున పేరుకున్న బురద
- సహాయక చర్యలపై సీఎం ఆరా
- సీఎం రేవంత్‌కు రాహుల్ ఫోన్
- కార్మికులను రక్షించేందుకు ఉన్న ఏ అవకాశాన్నీ వదులుకోవద్దని సూచన



శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ మార్గంలో పైకప్పు కూలిన ఘటనలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. టన్నెల్ లోపల ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు చిక్కుకోవడంతో.. వారిని కాపాడేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలు, హైడ్రా, ఇండియన్ ఆర్మీ, స్పెషల్ బెటాలియన్ల ఆధ్వర్యంలో శనివారం రాత్రి 10.30 గంటల నుంచి సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. ఆదివారం సాయంత్రం వరకు మూడు బృందాలు లోపలికి వెళ్లాయి. అయితే సొరంగంలో దాదాపు 2.5 మీటర్ల నుంచి 3 మీటర్ల ఎత్తున బురద పేరుకుపోవడం, నిమిషానికి 3500 లీటర్ల వరకు ఊటనీరు వస్తుండటం, ప్రమాదం జరిగిన తర్వాత పేరుకుపోయిన నీరు నిల్వ ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. దాదాపు 13 కిలోమీటర్ల వరకు విద్యుత్తు సరఫరాను, వైఫైని పునరుద్ధరించగా.. అక్కడి వరకు ఆక్సిజన్ సరఫరా నిర్విరామంగా కొనసాగుతోంది. టన్నెల్ లోపల ఇరుకుగా ఉండటం, దిగువన బురద కారణంగా అడుగు తీసి అడుగు వేయలేని స్థితి ఉండటంతో.. సహాయక చర్యలకు ఎక్కువ బృందాలను తీసుకెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) నుంచి దాదాపు 400 మీటర్ల వరకు మట్టి కూరుకుపోయిందని సహాయక చర్యల్లో పాల్గొని తిరిగివచ్చిన వారు చెబుతున్నారు. దీంతో లోపల చిక్కుకున్నవారి పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని భావిస్తున్నారు.

పెద్ద ఎత్తున బురద పేరుకుపోవడం, వారు ఉన్న వైపునకు గాలి సరఫరా లేకపోవడం, ప్రమాదం జరిగి దాదాపు రెండు రోజులు అవుతుండటంతో అందరిలోనూ ఆందోళన నెలకొంది. లోపలికి వెళ్లివచ్చిన వారు కూడా.. సహాయక చర్యలు పూర్తయి, టన్నెల్‌లో చిక్కుకున్నవారి వద్దకు వెళ్లాలంటే కనీసం మూడు రోజుల సమయం పడుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం మూడో బృందంలో మధ్యాహ్నం ఒంటి గంటకు టన్నెల్ లోపలికి వెళ్లి సాయంత్రం 6.40 గంటలకు బయటకు వచ్చారు.



# కోహ్లీ శతకం.. భారత్ ఘన విజయం

- విరాట్ విశ్వరూపం
- అజేయ సెంచరీతో చెలరేగిన కోహ్లీ
- మెగా టోర్నీలో సెమీఫైనల్లోకి ఇండియా
- చాంపియన్స్ ట్రోఫీ నుంచి పాక్ ఔట్?
- పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం
- ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీలో పాక్‌ను పాతరేస్తూ టీమ్

## పాక్‌కు రెండో ఓటమి.. సెమీస్ ఆశలు గల్లంతు

ఇండియా విజయపతాకాన్ని ఎగురవేసింది. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో పాక్‌ను కట్టడి చేసిన భారత్.. భారీ విజయంతో సెమీఫైనల్లోకి దూసుకెళ్లినట్టే!. 2017లో లండన్‌లో ఎదురైన ఓటమికి దుబాయ్‌లో ప్రతీకారం తీర్చుకున్న భారత్.. పాక్‌ను అనధికారికంగా ఇంటికి సాగనంపింది. ఇక కింగ్ కోహ్లీ బౌన్స్ బ్యాక్ అయ్యాడు. చాలారోజులుగా ఎదురుచూస్తున్న అభిమానుల దాహార్తిని తీర్చేలా పరుగుల వరద పారిస్తూ సెంచరీతో అలరించాడు.


# రేవంత్‌కు బిజెపి రక్షణ కవచం



- కాళేశ్వరంపై ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం
- సుంకిశాల, ఎస్ఎల్‌బిసిపై ఏం చేస్తోంది?
- అమృత్‌లో అవినీతిపై ఆధారాలు ఇచ్చినా ఉలుకూ పలుకూ లేదు

# బానిస మనస్తత్వంతో హిందువులపై దాడి

- హిందూ మత విశ్వాసాలపై అదేపనిగా విమర్శలు
- విభజన, విచ్ఛిన్నమే వారి అజెండా
- విదేశీ శక్తుల దన్నుతో భారత్‌ను బలహీనపరిచే యత్నం
- కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్



ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాను విమర్శిస్తున్న ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. బానిస మనస్తత్వం ఉన్నవారు హిందూమత విశ్వాసాలపై అదే పనిగా దాడిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓ వర్గం నేతలు హిందూమతాన్ని అవహేళన చేస్తున్నారని, విదేశాల దన్నుతో దేశాన్ని బలహీనపరచాలని చూస్తున్నారని మండిపడ్డారు. మహాకుంభమేళా నిర్వహణ ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురిచేస్తోందన్నారు.

ఇది భావి తరాలకు ఐక్యతాచిహ్నంగా నిలుస్తుందని తెలిపారు. 'హిందూ విశ్వాసాన్ని ద్వేషించేవారు శతాబ్దాలుగా అక్కడక్కడా ఉంటూనే ఉన్నారు. వీరికి మద్దతివ్వడం ద్వారా విదేశీ శక్తులు కూడా మన దేశాన్ని, మతాన్ని బలహీనపరచాలని చూస్తున్నాయి. సమాజాన్ని విభజించి ఐక్యతను బద్దలు కొట్టడమే వారి ఎజెండా' అని మోదీ విమర్శించారు. కుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై మమత, అఖిలేశ్, ఖర్గే విమర్శలు చేసిన నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. మహాకుంభమేళాను విజయవంతం చేయడంలో పారిశుద్ధ కార్మికులు, పోలీసుల కృషి ఎనలేనిదన్నారు. వేల మంది వైద్యులు, వలంటీర్లు అంకిత భావంతో, సేవాస్ఫూర్తితో పనిచేస్తున్నారని కొనియాడారు.



# నా సోషల్ మీడియా ఖాతాలు మహిళలకు అప్పగిస్తా

- మార్చి 8న మహిళా విజేతలు తమ అనుభవాలను చాటిచెప్పాలి
- కృత్రిమ మేధలో భారత్ మరింత ఎదగాలి
- గిరిజన భాషల సంరక్షణలో ఆదిలాబాద్ ఉపాధ్యాయుడి కృషి ప్రశంసనీయం
- మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ

# గుట్ట గోపురం స్వర్ణ శోభితం

- భక్తులకు అంకితమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సిఎం దంపతుల ప్రత్యేక పూజలు
- వేలాదిగా దర్శించుకుంటున్న భక్తులు
- మార్చి 1నుంచి గుట్టలో వార్షిక బ్రహ్మోత్సవాలు
- యాదగిరిగుట్టలో వైభవంగా దివ్య విమాన బంగారు గోపురం సంప్రోక్షణ



అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బంగారు విమాన గోపుర మహాకుంభాభిషేకం, సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమం ఆదివారం వైభవోపేతం గా జరిగింది. దేశంలోనే ఎత్తైన స్వర్ణ గోపురం 50.5 అడుగులు, 10,759 చదరపు అడుగుల వైశాల్యం, రూ.80కోట్ల విలువైన 68 కిలోల బంగారం, రూ.3.90 కోట్ల ఖర్చుతో కూడిన బంగారపు స్వర్ణ గోపురం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారికి అంకితమైంది. స్వామి వారి బంగారు విమాన గోపుర మహాకుంభాభిషేకం, సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఉదయం 11.54 గంటలకు వానమామలై మఠం 31 పీఠాధిపతి, మధుర కవి రామానుజ జీయర్‌స్వామి దివ్య మంగళ శాసనాలతో వేద పండితులు, రుత్విక్కులు, పారాయణాలు, భక్తుల జయజయధ్వానాలు, వేదమంత్రాలు మంగళ వాయిద్యాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వామివారి బంగారు విమాన గోపురాన్ని లక్ష్మీనరసింహస్వామి వారికి అంకితం ఇచ్చారు. రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్టకు సతీమణితో చేరుకున్న సిఎం ముందుగా గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు.

# సులభంగా గ్రూప్-2 మెయిన్స్

- ప్రాథమికాంశాలపై సూటిగా ప్రశ్నలు
- పరీక్షలకు 92 శాతం మంది హాజరు
- ఏపీ చరిత్రలో 'వీర తెలంగాణ'పై ప్రశ్న
- ప్రాథమిక 'కీ' విడుదల చేసిన ఏపీపీఎస్సీ
- ఈ నెల 27 వరకూ అభ్యంతరాల స్వీకరణ



గందరగోళ వాతావరణంతో తీవ్ర ఉత్కంఠ రేపిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. గత రెండు రోజులుగా చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో పరీక్షలకు ఎక్కువమంది హాజరవుతారా అనే సందేహం తలెత్తింది. అయితే, ఏకంగా 92శాతం మంది హాజరై పరీక్షలు రాశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఆందోళనలు జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మెయిన్స్ పరీక్షకు అభ్యర్థులు తీవ్రస్థాయిలో సన్నద్ధం కాగా పేపర్లు సులభంగా వచ్చాయి. సబ్జెక్టుల్లో మరీ లోతుగా వెళ్లకుండా చాలావరకు ప్రశ్నలను ప్రాథమిక అంశాల(బేసిక్స్)పైనే ఇచ్చారు. గతంలో ప్రకటనలు (స్టేట్‌మెంట్లు) ఇచ్చి వాటిలో సరైనవి గుర్తించడం లాంటి ప్రశ్నలు అధికంగా ఉండేవి. కానీ, ఈసారి మాత్రం నేరుగా సమాధానం అడిగిన ప్రశ్నలు ఎక్కువగా రావడంతో అభ్యర్థులకు సమయం కూడా సరిపోయింది. ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతిక చరిత్ర, భారత రాజ్యాంగంపై ఉదయం జరిగిన పేపర్-1 సులభంగానే ఉందని అభ్యర్థులు పేర్కొంటున్నారు. చరిత్రలో చాలా సులభమైన ప్రశ్నలు ఇచ్చారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం జరిగిన జరిగిన ఎకానమీ, సైన్స్ అండ్ టెక్నాలజీ పేపర్-2 కూడా పెద్ద కష్టంగా లేదని అభ్యర్థులు వెల్లడించారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
సోమవారం 24 - 02 - 2025

# టన్నెల్ నిండా బురద

అక్కడ నెలకొన్న పరిస్థితి ప్రకారం ఎన్ని రోజులు పడుతుందో స్పష్టంగా చెప్పలేమన్నారు. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని, చిక్కుకున్న వారిని కాపాడుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**నిర్విరామంగా డీ వాటరింగ్ ప్రక్రియ..**

సహాయక చర్యలకు ప్రధానంగా బురద, నీరు అడ్డంకిగా ఉండడంతో డీ వాటరింగ్ చేయడం సవాల్‌గా మారింది. లోపలికి వెళ్లివచ్చిన రెస్క్యూ బృందాల్లోని సభ్యులు కూడా ఇదే విషయం చెబుతున్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు నిల్వ ఉన్న బురద నీటిని తరలించడం కష్టంగా మారిందని అంటున్నారు. ఇప్పటికే డీ వాటరింగ్ కోసం అక్కడ 150 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటార్ ఉండగా, మరో 100 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటార్‌ను బిగించారు. నిమిషానికి దాదాపు 4500 లీటర్ల నీటిని బయటకు తోడుతున్నారు. పేరుకుపోయిన మట్టి.. లూజ్ బురదగా మారితే దానిని కూడా డీ వాటరింగ్‌లో భాగంగానే బయటకు తరలించే ప్రయత్నం చేస్తే సహాయక చర్యల్లో వేగం పెరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అయితే టన్నెల్ ఇరుకైనది కావడం కూడా సమస్యగా మారింది. టన్నెల్ దాదాపు 9 మీటర్ల వ్యాసంతో ఉంటుంది. ఇందులో ఎయిర్ పంపింగ్ కోసం పైపు లాంటి వ్యవస్థ ఉంటుంది. కిందివైపు.. పైపులు, విద్యుత్తు సరఫరా లైన్లు, మట్టి తరలించడానికి కన్వేయర్లు ఉంటాయి. ఈ ఇరుకు సొరంగంలోకి ఎక్కువ మంది వెళ్లి పనిచేయడానికి లేదా ఎక్స్‌కవేటర్లు, పెద్ద మెషినరీ వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనడానికి అవకాశం లేదు. కేవలం 50 నుంచి 60 మంది మాత్రమే వెళ్లి పనిచేయడానికి వీలుంటుంది. సొరంగం లోపల బురద పేరుకుపోవడంతో.. సహాయక బృందాలు అందులోకి దిగి నడవడం కోసం తడకలను, లూజ్ బురద ఎక్కువగా ఉంటే అందులో నుంచి వెళ్లేందుకు థర్మకోల్ తెప్పలను, ఊటనీరు ఎక్కువగా వస్తే రక్షణ కోసం ట్యూబ్‌లను సహాయక బృందాలు లోపలికి తీసుకెళ్లాయి. మట్టికి అడ్డుగా ఐరన్ షీట్లు, రాడ్లు పడడంతో.. వాటిని కట్ చేయడానికి కట్టర్లు, గ్యాస్ సిలిండర్లు, విద్యుత్తు సరఫరా నిలిచిపోతే ఇబ్బంది కాకుండా డీజిల్ జనరేటర్లను తీసుకెళ్లారు.

**మంత్రులు, అధికారుల సమీక్షలు..**

సహాయక చర్యలను పరిశీలించడానికి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఆదివారం ఉదయం 10.30గంటలకు జేపీ గెస్ట్‌హౌసకు వచ్చారు. అక్కడే అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. మంత్రి జూపల్లి దాదాపు ఐదు గంటలపాటు టన్నెల్‌లోనే ఉండి సహాయక చర్యలను పరిశీలించారు. మరోవైపు సహాయక చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సంబంధిత విభాగాలతో ఆరా తీశారు. కార్మికులను రక్షించేందుకు అన్నివిధాలా ప్రయత్నాలు కొనసాగించాలని అధికారులకు సూచించారు. కాగా, సహాయక బృందాలకు సహకారం అందించేందుకు సికింద్రాబాద్ బైసన్ డివిజన్ ఇంజనీర్ టాస్క్‌ఫోర్స్ (ఈటీఎఫ్) బృందాలు కూడా ఆదివారం రంగంలోకి దిగాయి.

**సహాయక చర్యల్లో వందల మంది..**

సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యల్లో భాగంగా భారత సైన్యం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడంతోపాటు రెండు ఆర్మీ హెలికాప్టర్లను సిద్ధంగా ఉంచారు. ఎన్డీఆర్ఎఫ్ నుంచి 120 మంది సహాయక చర్యల్లో పాల్గొంటుండగా, ఎస్డీఆర్ఎఫ్ నుంచి 70 మంది, సింగరేణి రెస్క్యూ టీం నుంచి 35 మంది, హైడ్రా నుంచి 15 మంది పాల్గొంటున్నారు. నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ సీఎస్ అరవింద్‌కుమార్, ఐఏఎస్ శ్రీధర్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, నాగర్‌కర్నూలు కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్లు సుదీశ్‌కుమార్, ప్రసన్న, పవన్, అగ్నిమాపక శాఖ నుంచి ఆర్ఎఫ్ హరినాథ్‌రెడ్డి, సింగరేణి రెస్క్యూ టీం చీఫ్ కలందర్ తదితరులు పాల్గొంటున్నారు. మొదటి టీంలో కేవలం 8 మంది మాత్రమే సొరంగంలోకి వెళ్లగా, రెండో టీంలో 23 మంది, మూడోసారి దాదాపు 50 మంది లోపలికి వెళ్లారు. జేపీ, రాబిన్ కంపెనీలు విద్యుత్తు, ఎయిర్, వాటర్, డీవాటర్ ప్రక్రియను పరిశీలిస్తున్నారు. సాయంత్రం 6.40గంటలకు మంత్రి జూపల్లితోపాటు పది మంది బయటకు వచ్చారు.

**రెస్క్యూ ఆపరేషన్ సాగుతోందిలా..**

శనివారం రాత్రి 10:30 గంటలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది 8 మంది టన్నెల్ లోపలికి ట్రెయిన్ ద్వారా వెళ్లారు. 11.45 గంటలకు అక్కడికి చేరుకున్నారు. 12 కిలోమీటర్ల వరకు ట్రెయిన్‌లో వెళ్లి.. అక్కడి నుంచి కన్వేయర్ బెల్టు సాయంతో మరో కిలోమీటర్ వరకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. దాదాపు 300 మీటర్ల నుంచి 400 మీటర్ల వరకు మట్టి, సెగ్మెంట్ బ్లాకులు, ఐరన్ షీట్స్, టన్నెల్ సామగ్రి పేరుకుపోయినట్లు గుర్తించి రాత్రి 2:30 గంటలకు తిరిగి వచ్చారు.

అర్ధరాత్రి దాటాక 3 గంటలకు సింగరేణి, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫకు చెందిన దాదాపు 23 మంది టీమ్ టన్నెల్ లోపలికి వెళ్లింది. వారు ఘటనా స్థలానికి దాదాపు 300 నుంచి 400 మీటర్ల దగ్గరి వరకు వెళ్లారు. అక్కడ దాదాపు 2.5 మీటర్ల ఎత్తు వరకు బురద ఉండటంతో.. అందులోకి దిగి నడవడం వీలు కావడం లేదని రెస్క్యూ టీంలో ఉన్న వ్యక్తులు తెలిపారు. 24 గంటలు షిఫ్టుల వారీగా మూడు రోజులపాటు సహాయక చర్యలు కొనసాగిస్తేనే లోపల ఉన్నవారు బయటకు వచ్చే అవకాశం ఉందని కొందరు తమ అంచనాలను చెప్పారు. వారు ఆదివారం ఉదయం 9 గంటలకు తిరిగి వచ్చారు.

- ఉదయం 10 గంటలకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి జేపీ గెస్ట్‌హౌసకు వచ్చి.. అధికారులతో సమీక్ష నిర్వహించారు.
- 10.30 గంటలకు ఆర్మీతోపాటు ఇతర సహాయక బృందాలు లోపలికి వెళ్లాయి.
- 11.30 గంటల వరకు మంత్రులు, ఇతర అధికారులు టన్నెల్ ప్రాంతానికి చేరుకొని, అక్కడ సహాయక ఏర్పాట్లపై ప్రణాళికలను పరిశీలించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సొరంగం లోపలికి అర కిలోమీటర్ వరకు వెళ్లారు.
- మధ్యాహ్నం 1 గంటకు మరో బృందం లోపలికి వెళ్లగా.. అందులో మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా వెళ్లారు.
- సాయంత్రం 5.30 గంటలకు రాబిన్ కంపెనీకి చెందిన ఎలక్ట్రీషియన్లు, వాటర్‌మెన్ 10 మంది తిరిగి వచ్చారు.
- సాయంత్రం 6.40 గంటలకు మంత్రి జూపల్లి కృష్ణారావు టన్నెల్ నుంచి బయటకు వచ్చారు.

# గుట్ట గోపురం స్వర్ణ శోభితం

అక్కడి నుంచి పంచకుండాత్మక యాగం జరిగిన యాగస్థలికి చేరుకొని మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఉత్తర రాజగోపురం నుంచి నేరుగా స్వర్ణ గోపురంపైకి చేరుకున్నారు. రాజగోపురాన్ని 40 జీవనదుల జలాలతో అభిషేకించి సంప్రోక్షణ చేశారు. అనంతరం స్వర్ణ విమాన గోపుర ఆవిష్కరణ క్రతువును వైదిక బృందం వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించింది. మహా సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం త్రితల రాజగోపురం నుంచి ఆలయంలోకి చేరుకున్నారు. అనంతరం గర్భగుడిలో సిఎం రేవంత్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వాదం ఇచ్చారు. అద్భుత కృష్ణ శిల్పకళా వైభవంతో నిర్మితమైన యాదగిరిగుట్ట ఆలయం ఇకపై స్వర్ణమయ శోభితమైన భక్తులను కనువిందు చేయనుంది. సిఎం వెంట సిఎస్ శాంతికుమారి, ఎంఎల్ఎలు బీర్ల అయిలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బాలు నాయక్, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఇఒ భాస్కర్ రావు, బంద్రు శోభారాణి, అమిత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**125 కేజీల బదులు 68 కేజీలతోనే తాపడం పూర్తి**

2021 నాటికి గోపురానికి తాపడం చేయడానికి 125 కేజీల బంగారం అవసరమని అప్పటి ప్రభుత్వం అనుకుంది. కానీ ఈ అంచనా మలు దాదాపు డబులైంది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఇప్పుడు 68 కేజీలతోనే తాపడం పూర్తి చేసింది. ఏది ఏమైనా ఈ బంగారు గోపురం అయ్యే వరకూ భక్తుల్లో కొంత అసంతృప్తి అలాగే ఉండిపోయింది. ఇప్పుడు స్వర్ణ గోపురం కారణంగా యాదగిరిగుట్టను చూస్తే తిరుమల శ్రీవారి ఆలయాన్ని చూసినట్లే ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గత ప్రభుత్వం మొదలు పెట్టిన ప నులను చకచకా పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం జోరుగా కొనసాగించింది. మార్చి 1 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు యాదగిరి గుట్టలో జరుగుతాయి. ఆలోపే ఈ స్వర్ణ గోపురం పనులు పూర్తి కావడం మంచి పరిణామంగా భావిస్తున్నారు. ఇకపై ఈ ఆలయానికి వెళ్లే వారికి సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతి లభిస్తుందని ఆలయ అధికారులు అంటున్నారు.

# రేవంత్‌కు బిజెపి రక్షణ కవచం

**సరైన సమయంలో సిఎం రేవంత్ బిజెపిలో చేరతారు: కెటిఆర్**

ఢిల్లీలోని బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి రక్షణ కవచంగా నిలబడుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డిని, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి ఎందుకు కాపాడుతుందో అన్న అంశం మిలియన్ డాలర్ ప్రశ్నగా మారిందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సరైన సమయంలో బిజెపిలో చేరుతానని హామీ ఇచ్చి లోపాయికారి ఒప్పందం చేసుకోవడం వల్లనే తెలంగాణ కేంద్ర మంత్రులతో సహా మొత్తం బిజెపి నాయకులు రేవంత్ రెడ్డిని కాపాడుతూ రక్షణ కవచంగా నిలుస్తున్నారని ఆరోపించారు. రాజకీయంగా ఢిల్లీలో కొట్లాడుతూ తెలంగాణలో మాత్రం బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్ని రకాల రక్షణలను కల్పిస్తూ కాపుకాస్తుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

దాదాపు 15 నెలల కాలంలో ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అనేక స్కామ్‌లకు పాల్పడుతున్నా, కేంద్ర ప్రభుత్వం కనీసం ఇప్పటిదాకా స్పందించలేదని అన్నారు. ఒకప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదంపైన ఆగమేఘాల మీద స్పందించి కేంద్ర ప్రభుత్వ సంస్థలను రంగంలోకి దించి, విచారణల పేరుతో వేధింపులకు పాల్పడిన బిజెపి ప్రభుత్వం ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సుంకిశాల ప్రాజెక్టులో రిటైనింగ్ వాల్ కూలిన ప్రమాదంతో పాటు తాజాగా ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన పెను ప్రమాదాలపైన కనీసం స్పందించడం లేదని చెప్పారు. గతంలో ఎన్‌డిఎస్ఎ, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలు కేంద్రం ఆదేశాల మేరకు స్పందించిన విధంగానే కనీసం జరిగిన ప్రమాదాలపైన విచారణ చేసి, కారణాలు కనుక్కొని ప్రజలకి వివరిస్తాయా..లేదా..?.. ఎప్పటిలాగానే ఇక్కడి కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కాపాడేందుకు ప్రయత్నం చేస్తాయా..? అన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

**సాక్ష్యాదారాలతో ఫిర్యాదు చేసినా కేంద్రం మౌనం వహిస్తున్నది**

దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ బిజెపిపైన విమర్శలు చేస్తూ పోరాటం చేస్తున్నానని చెప్పుకొని తిరుగుతుంటే, ఆశ్చర్యంగా ఇక్కడ తెలంగాణలో మాత్రం కాంగ్రెస్, బిజెపి పార్టీలు కలిసి పనిచేస్తున్న విషయం అనేకసార్లు స్పష్టమైందని కెటిఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం యొక్క 1337 కోట్ల కేంద్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ నిధులను రేవంత్ రెడ్డి తన సొంత బావమరిదికి అప్పనంగా కట్టబెట్టి, అమృత్ పథకంలో చేసిన స్కాం తాలూకు పూర్తి వివరాలను కేంద్ర ప్రభుత్వానికి స్వయంగా వెళ్లి అందజేశామని, అయితే సాక్ష్యాలు అందించినా.. ఇప్పటిదాకా కనీసం కేంద్రం స్పందించకుండా రేవంత్ రెడ్డిని కాపాడుతుందని ఆరోపించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ నిర్మాణరంగ సంస్థల నుంచి చదరపు అడుగుకి 150 రూపాయల చొప్పున రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ఆర్‌ఆర్ టాక్స్ పేరిట పన్నును వసూలు చేస్తుందని చెప్పిన అంశం పైన ఇప్పటిదాకా బిజెపి ఒక్క మాట కూడా మాట్లాడలేదు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రి పొంగులేటి పైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేసి, భారీగా నగదుతో పాటు ఆస్తులను గుర్తించినట్లుగా వార్తలు వచ్చి ఐదు నెలలు దాటిన ఇప్పటిదాకా కనీసం ప్రకటన కూడా చేయలేదు అన్నారు. తాను చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అవినీతి పైన, అరాచకాల పైన వెంటనే స్పందించి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

# నా సోషల్ మీడియా ఖాతాలు మహిళలకు అప్పగిస్తా

న్యూఢిల్లీ : మహిళల సాటిలేని స్ఫూర్తిని వేడుక చేసుకోవాలని, గౌరవించాలని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం పిలుపు ఇచ్చారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లోని మహిళా విజేతలకు తన వివిధ సోషల్ మీడియా ఖాతాలను తాను అప్పగించగలనని ప్రధాని మోడీ వెల్లడించారు. తన నెలవారీ 'మన్ కీ బాత్'లో మోడీ మాట్లాడుతూ, విజేతలైన ఆ మహిళలు తమ కృషి, అనుభవం గురించి తన సోషల్ మీడియా ఖాతాల్లో వివరించగలరని తెలిపారు. వివిధ రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుదలను మోడీ శ్లాఘిస్తూ, 'మహిళల సాటిలేని ఆ స్ఫూర్తిని మనం వేడుక చేసుకోవాలి, గౌరవించాలి' అని విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఇదే రీతిలో 2020 మార్చి 8న వివిధ రంగాలకు చెందిన ఏడుగురు ప్రముఖ మహిళలకు తన సోషల్ మీడియా ఖాతాలను అప్పగించారు.

'ఎక్స్', యూట్యూబ్, టెలిగ్రామ్ వంటి వేదికల్లో అనేక లక్షల మంది అనుయాయులు ఉన్న మోడీ సోషల్ మీడియాలో అత్యధికంగా అనుయాయులు ఉన్న ప్రపంచ చేతల్లో ఒకరుగా ఉన్నారు. పెరుగుతున్న ఊబకాయం సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కూడా ప్రజలకు ప్రధాని తిరిగి విజ్ఞప్తి చేశారు. భారత్ ఫిట్‌గా, ఆరోగ్యవంతమైన దేశం కావడానికి అది అవసరమని ఆయన ఉద్ఘాటించారు. ప్రధాని మోడీ ఒక పరిశోధన ఫలితాలను ఉటంకిస్తూ, ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయంతో ఇబ్బంది పడుతున్నారని, వారి సంఖ్య గత కొన్ని సంవత్సరాల్లో రెట్టింపు అయిందని తెలియజేశారు. పిల్లల్లో ఇది నాలుగింతలు కావడం మరింతగా కలవరపరుస్తోందని ఆయన చెప్పారు. నూనె వినియోగాన్ని పది శాతం మేర తగ్గించాలని మోడీ పిలుపుఇచ్చారు.

ఆ పని చేయవలసిందిగా పది మందికి తాను విజ్ఞప్తి చేస్తానని ఆయన తెలిపారు. వారు అందుకు ప్రతిగా మరి పది మందికి అటువంటి సవాల్ విసరాలని మోడీ కోరారు. ఊబకాయం నివారణకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రజలకు నచ్చజెప్పేందుకు ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా సహా ప్రముఖ వ్యక్తులు కొందరి సందేశాలను ప్రధాని ఈ సందర్భంగా వినిపించారు. ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పరిశోధన శాలలు లేదా నక్షత్ర శాలలు సందర్శించడం ద్వారా 'ఒక రోజు సైంటిస్ట్' అయ్యేందుకు ప్రయత్నించవలసిందిగా ప్రజలకు మోడీ తన రేడియో ప్రసంగంలో విజ్ఞప్తి చేశారు. 'స్పేస్, సైన్స్ వలె భారత్ శీఘ్రంగా పటిష్ఠమైన గుర్తింపు పొందుతున్న మరొక రంగం ఉంది అది ఎఐ అంటే కృత్రిమ మేధ. ఇటీవల నేను భారీ ఎఐ మహాసభలో పాల్గొనేందుకు పారిస్ వెళ్లాను. అక్కడ ఈ రంగంలో భారత ప్రగతిని ప్రపంచం కొనియాడింది.

మన దేశంలో ప్రజలు ఇప్పుడు ఎఐని ఎలా వినియోగిస్తున్నారో ఉదాహరణలు కూడా మనం చూస్తున్నాం' అని ఆయన చెప్పారు. బోర్డు పరీక్షలకు హాజరవుతునన విద్యార్థులను 'సంతోషంగా, ఒత్తిడి రహితంగా' ఉండవలసిందని మోడీ కోరారు. కొత్త విధానం 'పరీక్ష పే చర్చా' వివిధ వర్గాల నుంచి అభిమానాన్ని చూరగొన్నదని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం సాగుతున్న చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, ఈ రోజుల్లో సర్వత్రా క్రికెట్ వాతావరణం ద్యోతకం అవుతోందని చెప్పారు. 'క్రికెట్‌లో ఒక సెంచరీ కలిగించే అనుభూతి గురించి మన అందరికీ తెలుసు. కానీ ఈరోజు నేను మీతో క్రికెట్ గురించి మాట్లాడబోవడం లేదు. కానీ అంతరిక్షంలో భారత్ సాధించిన అద్భుత సెంచరీ గురించి మాట్లాడుతున్నాను. క్రితం నెల దేశం ఇస్రో 100వ రాకెట్ ప్రయోగాన్ని తిలకించింది. ఇది కేవలం ఒక సంఖ్య కాదు, ప్రతి రోజు స్పేస్ సైన్స్‌లో కొత్త పుంతలు తొక్కాలన్న మన సంకల్పాన్ని కూడా ఇది ప్రతిబింబిస్తోంది' అని ప్రధాని తెలిపారు. 'మన అంతరిక్ష ప్రస్థానం ఒకింత నింపాదిగా మొదలైంది. ప్రతి అడుగులో సవాళ్లు ఎదురయ్యాయి.

కానీ మన సైంటిస్టులు ముందుకు సాగుతూనే వాటిని అధిగమించారు. క్రమేణా ఈ రోదసి ప్రస్థానంలో మన విజయాల జాబితా నిడివి పెరుగుతూనే ఉన్నది. ప్రయోగ వాహక నౌకల ఉత్పత్తి, చంద్రయాన్, మంగళ్‌యాన్, ఆదిత్య ఎల్1 లేదా ఒక్క రాకెట్‌తో ఏకబిగిని 104 ఉపగ్రహాలను రోదసిలోకి పంపడమనే కనివిని ప్రయోగం వంటివి ఇస్రో విజయాల పరిధి సువిశాలమైనదని చాటుతున్నాయి' అని మోడీ చెప్పారు. గడచిన పది సంవత్సరాల్లోనే ఇతర దేశాల ఉపగ్రహాలు అనేకం సహా సుమారు 460 ఉపగ్రహాలను ప్రయోగించినట్లు ఆయన తెలియజేశారు.

ఇటీవలి సంవత్సరాల్లో మరొక ముఖ్య అంశం భారత రోదసి శాస్త్రవేత్తల బృందంలో మహిళల భాగస్వామ్యం నిరంతరం పెరుగుతుండడం అని మోడీ పేర్కొన్నారు, 'ప్రస్తుతం రోదసి రంగం మన యువజనులకు ఫేవరైట్ కావడంచూసి నేను చాలా ఆనందిస్తున్నాను' అని ఆయన చెప్పారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా పాటిస్తున్నట్లు మోడీ చెబుతూ, భారత 'నారీ శక్తి'కి సెల్యూట్ చేయవలసిన ప్రత్యేక సందర్భం ఇది అని అన్నారు. హన్సా మెహతా కృషి గురించి ప్రధాని ప్రధానంగా ప్రస్తావిస్తూ, జాతీయ పతాకం తయారీ నుంచి దాని కోసం తమ ప్రాణాలు త్యాగం చేయడం వరకు దేశవ్యాప్తంగా మహిళల తోడ్పాటును ఆమె వెలుగులోకి తెచ్చారని చెప్పారు.

# సులభంగా గ్రూప్-2 మెయిన్స్

పేపర్లు సులభంగా రావడంతో కటాఫ్ మార్కులు భారీగా పెరిగే అవకాశం ఉంది. అయితే ప్రశ్నలు సులభంగా ఇవ్వడంపై కొందరు అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి కష్టపడి చదివి, గ్రూప్-2కు సన్నద్ధమయ్యామని, పేపరు చూస్తే కొద్దికాలం నుంచి చదివినవారు కూడా ఎక్కువ ప్రశ్నలకు సరైన సమాధానాలు రాసే స్థాయిలో ఉందని వాపోతున్నారు. ఇదే గ్రూప్-2 ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం అత్యంత కఠినంగా వచ్చింది. అందువల్లే ఎక్కువ మందికి అవకాశం కల్పించడం కోసం కూటమి ప్రభుత్వం మెయిన్స్‌కు 1:50కి బదులుగా 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసింది. ప్రిలిమ్స్ కఠినంగా రావడంతో మెయిన్స్ ఇంకా కష్టంగా ఉంటుందని అభ్యర్థులు అంచనా వేశారు. కానీ అందరినీ ఆశ్చర్యపరుస్తూ సులభమైన ప్రశ్నలతో ప్రశ్నపత్రం రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతిక చరిత్రలో భాగంగా 'వీరతెలంగాణ అనుభవాలు, జ్ఞాపకాలు' రచయిత ఎవరునే తెలంగాణకు సంబంధించిన ప్రశ్న అడగడం అభ్యర్థులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఎకనామీ పేపరులో ఏపీ కంటే భారత ఎకానమీపైనే ఎక్కువ ప్రశ్నలు అడిగారు. విభజన చట్టంలోని సంస్థలు ఎక్కడున్నాయి? కేంద్ర ప్రభుత్వ పథకాలు, జల్‌జీవన్ మిషన్‌పై ప్రశ్నలు వచ్చాయి. సైన్స్ అండ్ టెక్నాలజీలోనూ ప్రశ్నలు కఠినంగా లేవు. రెండు పేపర్లలోనూ గతంలో అడిగిన పలు ప్రశ్నలు ఇప్పుడూ కనిపించాయి. మెయిన్స్‌కు మొత్తం 92,250 మంది ఎంపికకాగా, వారిలో 86,459 మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. పేపర్-1కు 79,599 మంది, పేపర్-2కు 79,451 మంది హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో 175 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించారు. కాగా, గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష రెండు పేపర్లకు సంబంధించి ఏపీపీఎస్సీ ప్రాథమిక 'కీ'ని విడుదల చేసింది. కమిషన్ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 25 నుంచి 27 వరకూ అభ్యంతరాలను తెలపడానికి గడువు ఇచ్చింది. అనంతరం తప్పులను సరిచేసి తుది 'కీ' విడుదల చేయనుంది.

# రాబోయే రోజుల్లో బీజేపీదే అధికారం

- బీజేపీ మండల అధ్యక్షుడు అత్తిల్లి అనంత్ రెడ్డి



**చేవెళ్ల, ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలో వస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు అత్తిల్లి అనంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనను ఆదివారం ముడిమ్యాల గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు సీనియర్ నేత ఊరడి రాములు ఆధ్వర్యంలో కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అనంత రెడ్డి మాట్లాడుతూ..బీజేపీ గ్రామ స్థాయిలో బలపడుతూ, ప్రజల మద్దతు పెంచుకుంటోందని పేర్కొన్నారు. కార్యకర్తలు ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు. కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతుగా నిలుస్తోందని, 19 వ విడత నిధులను ఈ వారంలోనే విడుదల చేయనున్నట్లు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారని గుర్తుచేశారు. పార్టీ కార్యకర్తలకు ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించిన ఆయన పార్టీని బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూద శ్రీను, ఊరడి రాములు, ప్రవీణ్, దామరిగిద్ద శ్రీరాములు, ఊరడి మల్లేశ్, అంజయ్య, మహేందర్ తదితర నేతలు పాల్గొన్నారు.

# అతిత్వరలో ప్రజలకు అందుబాటులోకి తాండూరు - హైదరాబాద్ రోడ్డు.

-దశలవారీగా తాండూర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలకు రోడ్లు నిర్మిస్తాం.
-భవిష్యత్తులో నేషనల్ హైవే ఫోర్ లైన్ రోడ్డు పనులు చేపడతాం.
-రోడ్డు పనులు పూర్తి అయ్యేంతవరకు అధికారుల వెంబడి ఉంటా.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి.
-ఇప్పటికే 350- 400 కోట్ల టెండర్లు పూర్తి చేశాం.
-రానున్న మూడేళ్లలో తాండూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే బాధ్యత నాది.. ఎమ్మెల్యే బుయ్యని.





**పెద్దేముల్ ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తాండూరు–హైదరాబాద్ రోడ్డును అందుబాటులోకి తీసుకొస్తామని తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల పరిధిలోని మధనంతపూర్ గ్రామ సమీపంలో రూ. 49.78 కోట్లతో తాండూరు – హైదరాబాద్ రోడ్డు పనులను తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాండూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి మారుమూల గ్రామానికి దశలవారీగా రోడ్లను నిర్మించే బాధ్యత నాది అని స్పష్టం చేశారు. ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఏదైతే మాట ఇచ్చినామో ఇచ్చిన మాట ప్రకారం అతి త్వరలోనే తాండూర్ –హైదరాబాద్ రోడ్డు పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే తాండూర్ చుట్టుపక్కలో ఉన్న అన్ని గ్రామాలకు దాదాపు 400 కోట్ల వరకు టెండర్లు పూర్తి అయ్యాయి. ప్రతి గ్రామానికి రోడ్డును నిర్మించే బాధ్యత నాది అని భరోసానించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు రాష్ట్ర పాలించి ఏ ఒక్క గ్రామానికి రోడ్లను వేయించలేకపోయిందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అతి త్వరలోనే తాండూర్– హైదరాబాద్ రోడ్డును ఫోర్ లైన్ నేషనల్ హైవేగా నిర్మించేందుకు కృషి చేస్తానని స్పష్టికరించారు. అంతేకాకుండా రానున్న మూడు సంవత్సరాలలో తాండూర్ను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందొద్దు, ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా నెరవేరుస్తున్నాము. ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత నాది అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ ఎస్. నారాయణరెడ్డి, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షుడు నర్సింలు, తట్టేపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి, కొమ్ము గోపాల్ రెడ్డి, డివై నరసింహులు, కోయిర్ రవిశంకర్, మంబాపూర్ నారాయణరెడ్డి, మాజీ కో–ఆప్షన్ సభ్యులు నసీర్, పెద్దేముల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై నరసింహులు, మంబాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మైపూస్ , యాదయ్య,నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అటెండర్ రాములు అకాల మరణం ఎంతో బాధాకరం... ఏపిఎం బాలయ్య

- ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించేవారు.
- తన విధుల పట్ల శ్రద్ధ, సమయ పాలన పాటించేవాడు.
- మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన మహిళా సమైక్య సిబ్బంది.



**పెద్దేముల్ ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
అటెండర్ రాములు అకాల మరణం ఎంతో బాధాకరమని ఏపీఎం బాలయ్య అన్నారు. ఆదివారం మండల మహిళా సమాఖ్యలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న అటెండర్ రాములు అనారోగ్యంతో శనివారం రాత్రి మరణించడంతో.. మహిళా సమైక్య సిబ్బందితో కలిసి రాములు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అనంతరం రాములు మృతదేహానికి పూలదండ వేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సమయంలో రాముల కుటుంబానికి ఆర్థిక సాయంగా, అంత్యక్రియల నిమిత్తం రూ. 20 వేలను మండల సమాఖ్య తరపున నగదును భార్య రాసమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య అధ్యక్షులు ఏపిఎం బాలయ్య మాట్లాడుతూ.. మృతి చెందిన రాములు కుటుంబానికి మండల సమైక్య తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గత 20 సంవత్సరాల కాలంలో ప్రతి ఒక్కరి ఆధారాభిమానాలు పొందిన వ్యక్తి రాములు. రాములు హఠాత్తుగా మరణించడం మా అందరి హృదయాలను కలచివేసింది అని అన్నారు. అంతేకాకుండా రాములు తన జీవితాన్ని క్రమశిక్షణ, కర్తవ్యనిష్ఠ, సంపూర్ణ సేవతో గడిపాడు. రాములు సేవలను ఎప్పటికీ మర్చిపోలేము అని అన్నారు. ఆయన మన మధ్యన లేకపోయినా.. ఆయన సేవలు, గుర్తులు మనందరి మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీసీలు, ఎంఎస్ ఓబీ, అకౌంటెంట్ విఓఏ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి.

-గ్రామాలలో మౌలిక వసతులకు కృషి.
-దామర్చేడ్ లో సిసి రోడ్డు పనులు ప్రారంభం.



**బషీరాబాద్ ఫిబ్రవరి 23 (ప్రజాక్షేత్రం)**
మండల పరిధిలోని దామర్చేడ్ గ్రామంలో ఆదివారం సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాలలో రోడ్ల అభివృద్ధి శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎన్ఆర్ఈజీఎస్ నిధులలో భాగంగా రూ. 8 లక్షలతో తుల్జా భవాని అమ్మవారి మందిరం దగ్గర సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నరేష్, మాజీ వార్డ్ మెంబర్స్ జగదీష్, సురేష్ గౌడ్, మందిర పిఠాధిపతి శ్రీనివాస్, ఫయాజ్, చాంద్ పాషా, తిరుపతయ్య, సాయిలు, దాసరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో వైకాపా 5 ఏళ్ళ పాలన లో విద్యా వ్యవస్థని భ్రష్టు పట్టించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలిపిన రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా. మరియు ఉత్తరాంధ్ర గ్రాడ్యుటి ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు.

**విశాఖపట్నం,ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
రాష్ట్రంలో ఉపాధ్యాయ హక్కుల పై ఉక్కు పాదం మోపి పైసాచికమైన ఆనందం పొందిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అని గాజువాక శాసనసభ్యులు ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీచర్స్ ప్రతినిధులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయకత్వంలో పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో నరేంద్ర మోడీ సహకారంతో విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ నేతృత్వంలో ఉపాధ్యాయ హక్కులను పరిరక్షిస్తూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఉత్తరాంధ్ర గ్రాడ్యుటి ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ నితికి నిబద్ధతకు ఏపీ టీఎఫ్ అభ్యర్థి శ్రీ రఘువర్మ ప్రతిక నీ అన్నారు. వైసిపి అరాచకాలు ఎదురొడ్డి ఉపాధ్యాయ హక్కులకే నిరంతరము పోరాటం చేసిన వ్యక్తి రఘువర్మ గారిని అన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి బలిపర్చిన రఘువర్మ గారిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిప్స గౌరవాధ్యక్షులు పాలవలస భాస్కరరావు. గాజువాక నియోజకవర్గం జిప్స గౌరవ అధ్యక్షులు భీమిరెడ్డి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి శ్రీర షణ్ముఖరావు. ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ. ఏ టి యు నాయకులు భాస్కరరావు. టిడిపి ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీనివాస్. నాయకులు నల్లూరు సూర్య నారాయణ. గోమాడ వాసు. సింగూర్ అనంతు తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో టీచర్లు పాల్గొని రఘువర్మ కి సంఘీభావం తెలియజేశారు.



# కామ్రేడ్ కురిమిద్ద లింగయ్య సేవలు మరువలేనివి

-గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్
-కురిమిద్ద లింగయ్య వర్ధంతి వేడుకలకు రూ .20 వేల రూపాయల విరాళం అందజేత



**నారాయణపురం,ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
అమరజీవి కామ్రేడ్ కురిమిద్ద లింగయ్య సేవలు వెలకట్టలేనివని గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. కురిమిద్ద లింగయ్య వర్ధంతి వేడుకల నిర్వహణకు రూ. 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురుమిద్ద శ్రీను,పొట్ట శంకరయ్య పాల్గొన్నారు.

# శివరాత్రి మహోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన ఎస్సై



**బషీరాబాద్ ఫిబ్రవరి 23 (ప్రజాక్షేత్రం)**
జీవన్గిలో జరగబోయే శివరాత్రి మహోత్సవాల ఏర్పాట్లు గ్రామ పెద్దలు సమక్షంలో ఆదివారం ఎస్సై శంకర్ పరిశీలించారు. బషీరాబాద్ మండల పరిధి జీవన్గి గ్రామంలో ప్రతి సంవత్సరం శివరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని పెద్ద ఎత్తున కుస్తీ పోటీలో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. చూడ ముచ్చటగా జరిగే ఈ పోటీల్లో పాల్గొనడానికి వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున యువకులు పాల్గొంటారు. పక్కనే ఉన్న కర్ణాటక సరిహద్దు గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున కుస్తీల పోటీలో పాల్గొనడానికి యువకులు, భక్తులు తరలివస్తారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చే భక్తులకి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు తదితర అంశాల ఏర్పాట్ల విషయమై జీవన్గి గ్రామ పెద్దలతో స్థానిక ఎస్ఐ జీవన్గి లో సమావేశమయ్యారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కోరం కనకయ్య,మేకల మల్లి బాబు యాదవ్



**ఖమ్మం,ఫిబ్రవరి 23 (ప్రజాక్షేత్రం):**
కామేపల్లి మండల కేంద్రంలోని రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలో గల కమాన్ కుంట వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా ముగిశాయి. లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహారాజ్ యొక్క మార్గం నేటి సమాజానికి ఆదర్శమని, చిన్నతనం నుండి ధర్మంతో ప్రవర్తించడం, మూడవిశ్వాసాలను,హింసను వ్యతిరేకించడం,తప్పు చేస్తే ఎలాంటి వారినైనా ఎదిరించాలని నిరూపించి తన దైవభక్తితో సాక్షాత్తు దేవతను ప్రసన్నం చేసుకోవడం,చాలా గొప్ప విషయమని,బాల్యంలో ఎన్ని అవమానాలు కష్టాలు ఎదురైనప్పటికీ,తన జాతి కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహా వ్యక్తి అని, అందుకే మనమంతా ఈరోజు సంతు సేవాలాల్ మహారాజ్ ను దాదాపు మూడు శతాబ్దాలు అయినప్పటికీ ఈనాటి వరకు కూడా ఒక దైవంగా భావించి వేడుకలు జరుపుకుంటున్నామని సంతోషం వ్యక్తపరిచారు. సేవాలాల్ మహారాజ్ ఆలయానికి స్థలాన్ని దానం ఇచ్చిన దాత వీరబోయిన మదార్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి,ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్ మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయక్,గుజ్జర్లపూడి రాంబాబు,బానోత్ సుజాత, అజ్మీర సుశీల భాయ్, కార్యక్రమ నిర్వాహకులు ఆంగోత్ రమేష్ సాధు,జరపల రామారావు,అజ్మీర రాందాస్ భూక్య శ్రీను అజ్మీర హరి బాదావత్ శ్రీను అజ్మీర రాజు భూక్యా సుమన్,అజ్మీర్ అర్జున్ అజ్మీర్ బన్సీ,అజ్మీర లక్ష్మణ్ రమేష్ అజ్మీర బద్రు, పూజారులు గుగులోతు బిచ్చ మరియు లంబాడ గిరిజన సంఘం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

-అవగాహనా సదస్సులో డేవిడ్ రాజు,మధుకర్





**ఖమ్మం,ఫిబ్రవరి 23 (ప్రజాక్షేత్రం):**
మాదిగలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని,అందుకు వచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలని ఈటిఎండి ఫౌండర్ ఎంఎం డేవిడ్ రాజు,కెయు రిటైర్డ్ ప్రొఫెసర్ జె.మధుకర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని అంబేద్కర్ భవన్లో ఆదివారం మధ్యాహ్నం మాదిగ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టాయని,వాటిని తెలుసుకుని వినియోగించుకోవడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక రంగంలో రాణించడంపై అనేక ఉదాహరణలు ఉదహరించారు. పారిశ్రామిక రంగంలోకి ప్రవేశించకపోతే జరిగే నష్టాలను,కలిగే లాభాలను వివరించారు. డాక్టర్ జె.చంద్రమౌళేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంఈఎఫ్ నాయకులు గురుప్రసాద్,టిజిఓస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి,జర్నలిస్టు నారపోగు వెంకటేశ్వరావు,బాబు, మోహన్రావు,జెవిఆర్,బొక్కా దయాకర్,అనిల్,అంబేద్కర్, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుంది : ఉదయసాహితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు దాస్యం సేనాధిపతి




**ఖమ్మం,ఫిబ్రవరి 23 (ప్రజాక్షేత్రం):**
సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుందని ఉదయ సాహితి తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు,ప్రముఖ కవి, రచయిత దాస్యం సేనాధిపతి పేర్కొన్నారు.ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఉదయసాహితి(సాహిత్య వికాస వేదిక) తెలంగాణ రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది.సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో దాస్యం సేనాధిపతి ప్రసంగించారు. సమాజ మార్పును కోరే రచనలు రావాలన్నారు. అందుకు ఉదయ సాహితి వేదికగా నిలిచిందన్నారు. అనంతరం నగునూరి రాజన్న కలం నుండి జాలువారిన వెలుగు పూలు(హైకూలు) పుస్తకాన్ని,యుర్రాబత్తిన మునీంద్ర రాసిన 'కలల కావడి' కవితా సంపుటిని అతిథులు ఆవిష్కరించారు.తొలుత ముఖ్య అతిథి భోగోజు ఉపేందర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వురిమళ్ల సునంద కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.వైభవంగా నేటి కవిత 5వ ఆత్మీయ సమ్మేళనం ఉదయసాహితి సంస్థ అంతర్జాల వేదికగా నిర్వహిస్తున్న నేటి కవిత ఐదవ ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేటికవిత సమూహ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. వీరిలో అర్హులైన కవులకు కవితా భూషణ,కవితా విభూషణ,సహస్ర కవితా స్ఫూర్తి అవార్డులను ప్రదానం చేశారు.కవులంతా తమ సాహిత్య ప్రస్తానాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రులు వెంకటలక్ష్మీ,బత్తిన గీతాకుమారి,అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం,దాసరోజు శ్రీనివాస్,రాచమళ్ల ఉపేందర్, ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మీ, ఉదయ సాహితీ సభ్యులు రమాదేవి కులకర్ణి,మూర్తి శ్రీదేవి,తులసి వెంకటరమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం వల్ల ఎవరి విద్య ఆగిపోరాదు : అప్తా ప్రతినిధులు.

**విశాఖపట్నం,ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
పేదరికం వల్ల ఎవరి విద్యా ఆగిపోరాదని అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్(ఆప్తా) ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు ఆప్తా మంజూరు చేసిన స్కాలర్ షిప్స్ ను ఆదివారం నగరంలోని ఎంవిపి కాలని ఐఐఎం జరిగిన ఒక కార్యక్రమంలో వారికి అందచేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏలియన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 గవర్నర్ దండి పోలారావు మాట్లాడుతూ పేదరికం వల్ల ఎవరి చదువూ ఆగిపోరాదనే సదుద్దేశ్యంతో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ నిధులు సమకూర్చి పేద విద్యార్థులకు అందిస్తోందన్నారు.ఈ మహాత్కార్యాన్ని నిర్వహించడం అత్యంత ఆనందదాయక మన్నారు.ఈ స్కాలర్ షిప్స్ అందుకున్న విద్యార్థులు క్రమశిక్షణతో చదివి జీవితంలో పైకి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ విశ్వ కళాశాలల వ్యవస్థాపక అధ్యక్షులు కర్రి ధర్మరాజు మాట్లాడుతూ గతంలో కష్టపడి చదివి ప్రస్తుతం అమెరికాలో మంచి స్థితిలో ఉన్న మన వారు సమాజం పట్ల బాధ్యతతో చేస్తున్న ఈ మంచి పనిని అందరూ అభినందించా లన్నారు.ఈ స్కాలర్ షిప్స్ పొందిన వారు కష్టపడి చదివి జీవితంలో ఉన్నతస్థితికి చేరుకున్న తరువాత వారు కూడా సమాజం పట్ల బాధ్యతతో మంచి పనులు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న దుబాయ్ టెక్ ఎంబిఎస్ డైరెక్టర్ సలాది సతీష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చాలా మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో పలు సమస్యల నెదుర్కొంటూ చదువు కుంటున్నారని,వారిలో కొంత మంది చదువు మధ్యలోనే ఆగిపోవడం బాధాకర మన్నారు.అటువంటి పరిస్థితులను అధిగ మించేందుకు ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు బాగా ఉపయోగ పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం,విజయ నగరం,విశాఖపట్నం, అనకాపల్లి,అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన 50 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు సుమారు 9 లక్షల రూపాయల స్కాలర్ షిప్స్ ను అందించారు. స్కాలర్ షిప్స్ పొందిన వారు మాట్లాడుతూ తాము ఈ సహాయంతో కష్టపడి చదివి సమాజానికి ఉపయోగపడే పనులు చేస్తామని చెప్పారు. ఆప్తా ప్రెసిడెంట్ గా మధు ఉల్లి, సెక్రటరీగా విజయ్ కొచ్చెర్ల అనిల్ అరిగే, సుంకరి శ్రీరాం తదితరులు సంస్థ మనుగడకు ఇతోధికంగా కృషి చేస్తున్నా రన్నారు.ఈ కార్యక్రమంలో పాశం నవీన్,బలిరెడ్డి సుహాష్, దండెం ప్రతాప్,బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న నాంపల్లి మాజీ జడ్పీటీసి ఏవి రెడ్డి





**నాంపల్లి,ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
నాంపల్లి మండలం పసునూరు గ్రామం లో వివాహ వేడుకకు నాంపల్లి మాజీ జడ్పీటిసి ఏవి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అబ్బాస్,మాజీ సర్పంచ్ రాములు,సీనియర్ నాయకులు సాలయ్య, సైదిరెడ్డి,వీరమల్ల ఎస్కే జానీ వీరమల్ల శేఖర్,వెంకన్న ,రామస్వామి%అ%శివ, వెండి నరసింహ, దండిగా రమేష్,దండిగా నగేష్,వల్లపు గిరి,టైలర్ వెంకటయ్య, కాశీమల్ల గోపయ్య,బాలమ్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి ఎం ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ను ప్రారంభించిన గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

**గాజువాక,ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
గాజువాక నియోజకవర్గం,75వ వార్డ్ పరిధిలో గల నెల్లిముక్కు - మొల్లివానిపాలెం జి వి ఏం సి క్రీడా మైదానంలి%శ్రీ% లో పెంటమాంబ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ఎస్ పి ఎం క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంటును గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ముఖ్యంగా క్రీడలపై మక్కువ చూపాలని,రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కోసం ప్రత్యేక నిధులు కేటాయించిందని, అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను,నిరుపయోగంగా ఉన్న క్రీడా మైదానలకు ప్రత్యేక నిధులు కేటాయించి అందుబాటులో తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, జాతీయస్థాయిలో రాణించే క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, స్వచ్ఛంద సంస్థలు,దాతలు కూడా ఈ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. అలాగే యువత ముఖ్యంగా ఆన్లైన్ బెట్టింగ్,గంజాయి, మద్యం,మత్తు పదార్థాలు, బెట్టింగ్ జోలికి పోకుండా , మైదానాల్లో సాధన చేసి శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవ్వాలని, క్రీడను జీవితంలో ఒక భాగంగా ఎంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరొక ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ పి ఏ సి సభ్యులు కోన తారావు మాట్లాడుతూ బాలికలు కూడా మగవాళ్ళతో పాటు సమానంగా రాణించడం అభినందించాల్సిన విషయం అని, రాష్ట్రస్థాయి టోర్నమెంట్లను కూడ ఈ మైదానంలో ఏర్పాటు చేయాలని ఆర్గనైజర్లను కోరారు. ఈ కార్యక్రమంలో,విశాఖ జిల్లా తెలుగు యువత ప్రధానకార్యదర్శి మొల్లి. పెంటిరాజు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కి ఈ క్రీడా మైదానం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి అద్యక్షుడు కిలాని ముసలయ్య ,కర్రి దసేంద్ర,స్టీల్ సి ఐ టీ యు నమ్మి రమణ, ఉరుకుటి సింహాద్రి,శ్రీను, నాయకులు రాధా ప్రకాష్,డా గోవింద్ రెడ్డి,వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు,ఓబిసి నాయకులు శ్రీనివాసరావు , ఆర్గనైజర్లు ఉరుకుటి రమేష్, నూకరాజు,తమ్మయ్య,అనిల్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



# వైభవంగా బంగారమ్మ తీర్థ మహోత్సవం

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన గంట్ల**
**-మెట్ల మార్గం లో అప్పన్న దర్శనం**



**సింహాచలం,ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
అప్పన్న సోదరి,అడవివరము తో పాటు ఏడు గ్రామాల ప్రజల ఇలవేల్పు శ్రీ బంగారమ్మ తల్లి తీర్థ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది కూడా సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని పసుపు కుంకుమలు సమర్పించి ముడుపులు మొక్కుబడులు చెల్లించుకున్నారు.సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే అప్పన్న మెట్ల మార్గంలో ఉన్న సింహాద్రి నాధుడు నిజరూప విగ్రహం వద్ద శ్రీనుబాబు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి స్వామి ని దర్శించుకున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థులు**



**పెద్దేముల్ ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
బాలికల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహంగా జరిగింది. ఆదివారం తాండూరులోని ఓ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. 2003-2004కు చెందిన పదో తరగతి విద్యార్థులు 21 ఏండ్ల తరువాత ఒకే చోట కలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పట్లో విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చదువుకునే రోజుల్లో చేసిన అల్లర్లు, ఇతర జ్ఞాపకాలను నెమరు వేసుకుని సంతోషంగా గడిపారు. తమ వద్ద పాఠాలు నేర్చుకున్న విద్యార్థులు ఉద్యోగాలు, వ్యాపారాలలో ఉన్నతంగా స్థిరపడడంతో ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తోటి వారికి, కన్నవారికి, పాఠశాలకు సహాయ, సహకారాలు అందించడం మరిచిపోవద్దని సూచించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఆట పాటలు, పలు పోటీలతో ఉత్సహంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు ఎల్లారెడ్డి, విజయలక్ష్మి, విద్యావతి, యశోదర, రవీందర్ రెడ్డిలను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# శివాలయం విగ్రహ ప్రతిష్టాపనలు పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ,ఫిబ్రవరి 23 (ప్రజాక్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో నూతనంగా శివాలయ విగ్రహ ప్రతిష్టాపన మరియు నవగ్రహాల ప్రతిష్టాపన గణేశుని ప్రతిష్టాపన నూతన గజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవం వేదమంత్రాలతో,ఘనంగా మార్చి ఎంపీపీ చిట్టె విజయమ్మ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాపన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి గ్రామస్తులు శాలువ తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిట్టేడి నరసింహారెడ్డి విజయ, సింగిల్ విండో చైర్మన్ వెంకట్రామిరెడ్డి అంజలి ,గజ స్థంభదాత సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు అభితేజ్ రెడ్డి, జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, రవి,మత్స్యగిరిగుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి,బండి రవి జిట్ట సురేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి, ఎల్లారెడ్డి,ఎలిమినేటి వెంకటేశం,కనకాచారి,ఆవుల స్వామి,సుధాకర్,బాలశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సామినేని నాగమణికి నివాళుర్పించిన మాజీ ఎంపీ నామ

**- మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ను పరామర్శించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం,ఫిబ్రవరి 23 (ప్రజాక్షేత్రం):**
ముదిగొండ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సామినేని హరిప్రసాద్ సతీమణి సామినేని నాగమణి శనివారం నాడు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం నాడు ముదిగొండ మండలం,మేడేపల్లి గ్రామంలో సామినేని హరిప్రసాద్ స్వగృహానికి వెళ్లి సామినేని నాగమణి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళుర్పించారు.అనంతరం హరిప్రసాద్ తో మాట్లాడి పరామర్శించారు.నాగమణి అకాల మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మోరాంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి,వాకదాని కోటేశ్వర రావు తో పాటు ముదిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి,గడ్డం వెంకటేశ్వర్లు,బీఆర్ఎస్ నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్,పోట్ల వెంకటప్రసాద్, బంక మల్లయ్య యాదవ్, ధనీయాకుల వీరాస్వామి,కోటి అనంత రాములు, తోటమళ్ళగురు మూర్తి, మల్లెపల్లి శంకర్,కొత్తపల్లి నాగార్జున,వీరబాబు, కొమ్మూరి రమేష్,నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్





**చింతపల్లి,ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
చింతపల్లి మండలం పికే మల్లేపల్లి లో రెండో జాన్ పహాడ్ గా పేరొందిన హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు దర్గా ముత్తవల్లి చాంద్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ ఉర్సు ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం కైసర్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా పీకే మల్లేపల్లి హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు జరుగుతాయి అని అన్నారు. హిందూ,ముస్లింలు కలిసి మెలిసి ఉండి ఐకమత్యంగా ఉండాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ముతవల్లి చాంద్ పాషా,లతీఫ్,యునూస్ పాషా,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరల పెంపుదల కొరకు భారీ ర్యాలీ

**భువనగిరి,ఫిబ్రవరి 23 (ప్రజాక్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లా,మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జెసిబి ఓనర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు బొడిగె మైసయ్య గౌడ్ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ నుండి పోలీస్ స్టేషన్ చౌరస్తా వరకు జెసిబి లతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బొడిగె మైసయ్య గౌడ్ మాట్లాడుతూ ధరల పెంపుదల కొరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 35 జెసిబి లతో భారీ ర్యాలీ నిర్వహించామని,ఆయిల్, డిజిల్ ధరలు పెరగడంతో రోజంత పనిచేసినా గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేక ఫైనాన్స్ నుండి అప్పులు తీసుకొని తీర్చలేక జెసిబిలను అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. జెసిబి యూనియన్ అసోసియేషన్ తీర్మానం చేసి ధరలు పెంచినందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెసిబి యూనియన్ ఉపాధ్యక్షులు రేగు కొమురయ్య,ప్రధాన కార్యదర్శి గంధమల్ల నరేష్,కోశాధికారి కొల్లూరి నరేష్,మల్గ బాలరాజ్, మన్యం ప్రకాష్ రెడ్డి,కల్యూరి నరేష్,బుంగ లక్ష్మయ్య,రవ్వ నరేందర్,పడిగం లింగస్వామి, వరికుప్పల నరసింహ,రాజు, జట్ట సత్యనారాయణ తదితరు పాల్గొన్నారు.



## ఏ.సీ.బీ కి పట్టుబడ్డ సీ.ఐ గుండేమోని చంద్రశేఖర్

# గుండా గిరి అంత ఇంతా కాదు?

**(పరిశోధనాత్మక వ్యాస కథన,కథనం)**

ఈనెల 18 వ తారీకు నారాయణపేట జిల్లా మక్తల్ లో సి.ఐ గా విధులు నిర్వహిస్తున్న గుండేమోని చంద్రశేఖర్ 20 వేలు లంచం తీసుకుంటూ ఏ.సీ.బీ.కి పట్టుబడ్డ విషయం జగద్విఖ్యాతమే, ఏ.సీ.బి కి పట్టుబడ్డడాని తెలియగానే సామాజిక మాధ్యమాల్లో ఈ విషయం చెక్కర్లు కొట్టింది. అయితే నేను వెంటనే ఆయన ఇన్స్టా, ఫేస్బుక్, గూగుల్ సెర్చ్లో వెతికితే అప్పటికే ఆయనకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ శాఖ వారు పకడ్బందీగా డిలీట్ చేసి ఉంచడం నన్ను ఆశ్చర్యానికి గురి చేసింది. వెంటనే నేను నారాయణపేట జిల్లా ఎ.స్పీ ఆఫీసును ఫోన్ లో సంప్రదించాను. సార్ ఇలాంటి విషయాలు బయట వాళ్లకి మేము చెప్పాము. మా డిపార్ట్మెంట్ పరువు మేము తీసుకొం అంటూ అవతలి వైపు నుంచి కరకుగా, కటు వుగా మాట్లాడుతూ ఫోన్ కట్ చేయడం జరిగింది. సీ.ఐ చంద్రశేఖర్ తో నాకు నవంబర్ 2016 నుండి పరిచయం ఉంది. నేను ఆయనను మొదటిసారిగా ఉస్మానియా మెడికల్ కాలేజీ పక్కన ఉన్న అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్ లో కలిశాను. దాదాపు 9 సంవత్సరాల నుండి ఆయన వ్యక్తిగత జీవితాన్ని, వృత్తి గత జీవితాన్ని నేను పరిశోధిస్తూ వస్తున్నాను. ఈ కోవలోనే ఆయన బాధితులను నేను ఎందరినో కలిశాను. ఎన్నో విస్మయకరమైన సంఘటనలు నా దృష్టికి వచ్చాయి. ఒంటరిగా నేను ఆయన పైన పోరాటం చేయలేను. ఈనాడు పాపం పండింది. ఆయన బాధితులు ఒక్కొక్కరుగా వచ్చి గోడు వెళ్ళ బోసుకుంటున్నారు. ఈరోజు సామాజిక మాధ్యమాలు అందుబాటులో ఉన్నాయి. ఎవరికి ఏం భయపడాల్సిన పనిలేదు. తప్పు చేసిన వాడు ఎప్పటికైనా శిక్ష అనుభవించక తప్పదు. ఆయన చేసిన అరాచకాలు, అన్యాయాలు ఆర్థిక నేరాలు, దోపిడీలు దొంగతనాలు, స్టేషన్ కి వచ్చిన అమ్మాయిల పట్ల ఆయన ప్రవర్తించిన విధానం ఇవన్నీ అసాంఘిక కార్యకలాపాల కిందికి వస్తాయి. ఖాకి యూనిఫామ్ లో ఉన్న అసాంఘిక శక్తి , కానీ సాంఘిక శక్తిగా చలమాని అవుతున్న రక్షక భటుడు ఈరోజు భక్షాక భటుడయ్యాడు. కేవలం 20 వేలు లంచం తీసుకుంటూ ఏ.సీ.బీ కి చిక్కాడు అంటే అంతకుముందు ఎన్ని లంచాలకు మరిగాడో? ఈ మేక వన్నె పులి, ఎన్ని కోట్లకు పడగలేత్తినడో? , ఎన్ని అక్రమాస్తులు కూడా పెట్టినాడో? ఆ దిశగా ఏ.సీ.బీ ఎందుకు సోదాలు చేయడం లేదు? అన్నది నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సాధారణ ఉద్యోగి పట్టు పడితేనే ఇండ్ల మీద రైడ్ చేసి ఆస్తులను అటాచ్ చేస్తూ కోర్టులో సరెండర్ చేస్తుంటారు. మరి ఏ.సీ.బీ అధికారులకు తెలియదా? సి.ఐ చంద్రశేఖర్ ఇంటి పై రైడ్ చేయాలని, బేగంపేటలో ఆయన భార్య, పిల్లలు ఉంటున్న పోలీస్ క్వార్టర్స్ లోను, తన స్థానిక నివాసమైన వనపర్తి పట్టణం లోను, అదేవిధంగా తన రక్త సంబంధీకుల ఇళ్లలోనూ, కొల్లాపూర్ కేంద్రంగా ఉంటున్న తన సహోదరి ఇళ్ల ల్లో నూ ఏ.సీ.బీ ఎందుకు రైడ్ చేయలేదు? విశ్వసనీయ సమాచారం ప్రకారం ఏ.సీ.బీకి పట్టించడానికి దాదాపు సంవత్సరం నుంచి బాధితులు పక్క ప్లాన్ చేస్తున్నారని తెలియ వస్తుంది. ఈ లంచగొండి , అవినీతి తిమింగలం, ఒక్కరోజులో ఏ.సీ.బీ కి చీక్క లేదాన్నమాట. దీన్ని బట్టి తెలియావచ్చేది ఏమిటంటే? ఆయన పని చేసిన ప్రతిచోట, అఫ్జల్గంజ్ కావచ్చు,టచాపపుత్ర, మహబూబ్ నగర్ , గద్వాల, మక్తల్, లలో లెక్కకు మిక్కిలి ఆర్థిక నేరాలకు పాల్పడి ఉన్నాడు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని , అరాచకాలు, అన్యాయాలు, దోపిడీలు దొంగతనాలు, లుటీలు, భూ కబ్జాలు, ఇసక దందాలు, ఇసుక మాఫియా తో చేతులు కలపడం, హ్యూమన్ ట్రాఫికింగ్, న్యాయాన్ని అన్యాయంగా చిత్రీకరిస్తూ ఎఫ్.ఐ.ఆర్ లు తయారు చేయాలని సభర్డినెట్స్ కు హుకుం జారీ చేయడం, ఇందుకు ప్రభుత్వ పెద్దల అండదండలు ఉన్నాయని కూడా ఇతనిపై ఆరోపణలు ఉన్నాయి. 2014 నుంచి 2023 వరకు తె.రా.స ప్రభుత్వంలో వనపర్తి నుండి ప్రణాళికా సంఘం అధ్యక్షుడిగా, మరియు రెండవ దఫా తె.రా.స పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు వ్యవసాయ శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించిన నిరంజన్ రెడ్డి అండదండలు పుష్కలంగా నాకు ఉన్నాయని మీరేం చేసుకుంటారో చేసుకోండి? అని భయపెడుతున్నట్లు బాధితులు గోడువెళ్లబోసుకుంటున్నారు . ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కొల్లాపూర్ కేంద్రంగా ఒక ముఖ్య నేత పేరు చెప్పుకొని ఈ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నాడని తెలియ వస్తుంది.

-ఏ.సీ.బీకి పట్టుబడ్డ గుండమొ ని చంద్రశేఖర్ ప్రస్తుతం జైల్లో కటకటాల పాలయి .కటకటాల రుద్రయ్య గా జైల్లో ఊచలు లెక్క పేడూతున్నడు.

**కర్మేకర్మ న్యే వాధికరస్తే మా పలహేతు ర్భుజే కథచన ,**

భగవద్గీత లోని ఈ శ్లోకం కర్మ ఫలితాన్ని అనుభవించక తప్పదు. కర్మ యందే నీ దృష్టిని ఉంచుము అన్న ప్రకారం చేసిన వాడికి చేసినంత ఆయన చేసిన పాప ఫలితమే ఆయన అనుభవిస్తున్నాడు. దాదాపు ఆరు నెలల వరకు ఉద్యోగ జీవితంలో సస్పెన్షన్ ఎదుర్కొంటాడు. రేపో, మాపో బెయిల్ మీద బయటకు రావచ్చు. కోర్టులో విచారణ కొనసాగుతూ ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో హోం మంత్రి లేదు కాబట్టి ఆ అధికారమంతా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉంది. ముఖ్యమంత్రి ఆరు నెలల తర్వాత ఇతని పై సస్పెన్షన్ ఎత్తివేయాలనే దస్త్రం పై సంతకం చేస్తేనే సస్పెన్షన్ తొలగిపోనుంది. అప్పటికి కూడా ప్రమాదం పొంచి ఉంటూనే ఉంటుంది. ఎక్కడో ఒక ఎస్పీ ఆఫీస్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారు. ఆయన ట్రాక్ రికార్డును చూసి మళ్లీ పోస్టింగ్ ఇవ్వవచ్చు. లేకుంటే కాలయాపన చేస్తూ పెండింగ్ లో పెట్టవచ్చు. ఈ ఆరు నెలల్లో సగం వేతనం తోనే నెట్టుకొస్తాడు. ఈ లంచ గొండికి ఆర్థికంగా పెద్దగా సమస్యలు లేవు. కాకపోతే ఈ ఆరు నెలల్లో వసూలు చేసే దినసరి వసూళ్లు, పెద్ద మొత్తంలో చేతులలో తారు మారయ్యే పైకాన్ని కోల్పోతున్నాడు. అదే ఈయన బాధ. సభ్య సమాజం పట్ల ఈయనకు నీతి గాని, దయా గాని లేవు. ఎవడే మి అనుకుంటే నాకే మీలే నేనే ఒక పెద్ద లంచగొండి లే! అని తనకు తాను సర్ది చెప్పుకుంటూ ఉంటాడు. ఏది ఏమైనా మానసికంగా మాత్రం ఈ ఆరు నెలలు కృంగి పోక తప్పదు. ఈ ఆరు నెలల సమయంలోనే మానవ హక్కుల సంఘానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీయు త, మాన్య శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి ఆయన బాధితులు, ఆయన చేతిలో పీడించబడ్డ అమ్మాయిలు, భూమిని పోగొట్టుకున్న పేద రైతులు, అందరు కూడా కలిసికట్టుగా ఒక తాటిపైకి వచ్చి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఇదే జరిగి తీరుతుంది కూడా వీటన్నిటి పై ఆయన మళ్లీ విచారణ ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే నాతో ఆయా సందర్భాలలో ఆయన బాధితులు వెల్లబోసుకున్న గోడును ఇక్కడ నేను ఇక్కడ




వివరించదలిచను. ఏ.సి.బి కి పట్టు పడ్డ కానిస్టేబుల్స్ అయిన శివారెడ్డి, నరసింహ ల గురించి పెద్దగా తెలియ రావడం లేదు. ఏదో పై ఆఫీసర్ కాబట్టి ఆయన ఆజ్ఞానుసారంగా పైసలు తీసుకోవడానికి ఆ ఇరువురు కానిస్టేబుల్స్ వెళ్లి ఏ.సీ.బీ వలలో చిక్కి ఉంటారు. ఈ ఖాకి అవినీతి భాగవతంలో కి వెళ్ళినట్లయితే విస్మయాకరమైన విషయాలను, బాధితుల కథనం ప్రకారం ఈ వ్యాసంలో వివరించదాలిచాను. పాఠకులు గా ఆదరిస్తారని, సభ్య సమాజంలోని, సంఘ పౌరులుగా మీరు ఇది చదివి ప్రతి ఘటిస్తారని నాతో చేతులు కలుపుతారని ఆశిస్తున్నాను.

ఈ వ్యాసం రాయడానికి ప్రధాన కారణం నేనే, నేను కూడా సీ.ఐ గుండెమోనీ చంద్రశేఖర్ బాధితుడిని అని పాఠకులకు సవినయంగా తెలియజేస్తున్నాను. నా పైన ఆయన తన అధికారాన్ని ఉపయోగించి వనపర్తి పట్టణం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై తో మాట్లాడి, బలవంతంగా నాపై ఎఫ్. ఐ .ఆర్ ను వివిధ సెక్షన్ల కింద నమోదు చేయించాడు. ఆ సెక్షన్లన్నిటిని చెప్పుకుంటూ పోతే ఈ వ్యాసం పూర్తి కాదు. కాబట్టి ఏం జరిగింది అన్న విషయాలను నేను సాక్ష్యధరాలతో త్వరలో ముఖ్యమంత్రి గారిని కలవడం జరుగుతుంది.

2017 వ సంవత్సరంలో అప్పటి ఎస్సై గారిని ఏమిటి? సార్ ఈ అన్యాయమని మేము అడగగా మేము ఏం చేయలేము మాకు డిపార్ట్మెంట్ నుండి ఒత్తిళ్లు ఉన్నాయి. మేం డిపార్ట్మెంట్ వాళ్ళము డిపార్ట్మెంట్ వాళ్లకు మాత్రమే సహాయం చేసుకుంటామని అప్పటి ఎస్సై చిలక పలుకులు పలికాడు. చంద్రశేఖర్ ఎలాంటి వాడు అంటే చూడడానికి "ఆవు ముఖం గాడిది తన్నాకం". చూడటానికి చాలా మెత్తటి మనిషి అని అందరూ అంటుంటారు.మేక వన్నె పులి. అప్పటి నుండే నేను ఇతని పైన నిఘా పెట్టి పరిశోధనత్మకంగా చాలా కథనాలను సేకరించాను. అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నప్పుడు బ్రోతల్ కేసులో అరెస్ట్ అయిన ఎందరో అమ్మాయిలను ప్రలోభ పెట్టి తన శరీరక సుఖాల కోసం వాడుకున్నాడు. ఖాకి లా క్రౌంకర్యన్ని ప్రదర్శించాడు. పడుపు వృత్తి లోకి ఎందుకు వస్తారు? పూట గడవడం కోసం, అలాంటి అమ్మాయిలను కౌన్సిలింగ్ చేసి స్టేట్ హోమ్ కి తరలించి తగిన జీవనోపాధిని చూయించాల్సి ఉంటుంది. చట్టం ప్రకారం అయితే చంద్రశేఖర్ గారి సర్వీస్ లో ఎంత మంది వేశ్యలకు కౌన్సిలింగ్ ఇప్పించారు. జీవనో పాధిని చూపించారు. ఈ దేశంలో ముంబాయి లాంటి రెడ్ లైట్ ఏరియాలో వ్యభిచారం చట్టబద్ధం, కానీ తెలంగాణ ప్రాంతంలో చట్టబద్ధం కాదు. ఈ లోసుగు ను అడ్డం పెట్టుకొని ఆయన అప్పనంగా అనుభవించిన అమ్మాయిల సంఖ్య ఎంతో ఆయన ఆత్మ సాక్షికి తెలిసి ఉంటుంది. తెలుగులో మహా కవి అయిన అలిశెట్టి ప్రభాకర్ వేశ్య గురించి అద్భుతమైన కవిత రాశాడు.

**తను శవమై**
**ఒకరికి వశమై**
**తనువంత పుండై**
**ఇంకొకరికి పండై**
**ఎందరికో ఓయాసిస్సై**
**తన జీవితమంతా ఎప్పుడు ఎడారై, అంటూ ముగించాడు.**

బ్రతకలేక ,బతుకును వెల్ల దీస్తున్న అసహాయ, నిర్భగ్యులైన వేశ్యల పైన కామవాంచ లేల చంద్రశేఖరా ? నీ పాపం నేటితో పండేను రా! పండేను రా! పాపాత్ముడా! ఎందరి అమ్మాయిల ఊసురు తాకిందో? ఏ తల్లి శోకం ఆ భగవంతుడికి శ్లోకంలగా , మధురమైన గీతం లాగా వినిపించిందో? నీ చేతిలో బలైపోయిన ఏ అమాయక స్త్రీ అర్ధనాదాలు ఆ భగవంతునీ హృదయాన్ని తట్టి లే లేపాయో కదరా! చంద్రశేఖరా! చివరికి పట్టుబడితివి పరుగు పోగొట్టుకుంటివి. జైలు ఊచలు లెక్క పెడుతున్న నిలో ఇప్పటికైనా మార్పు రావాలి. నీలో పరివర్తన రావాలని ఆశిస్తున్నాను. వ్యాసకర్తగా నీవు చేసిన ఈ అరాచకాల గురించి నేను రాస్తూ ఉంటే నా మనసు చివుక్కు మంటుందిరా! చంద్రశేఖరా! నీపైన, నీవు చేసిన దుర్మార్గలపైన నేను వ్యాసం రాస్తానని కలలో కూడా అనుకోలేదు రా! చంద్రశేఖరా!

ఇక రెండవ విషయంలోకి అడుగిడితే భార్య భర్తలు గొడవపడి పోలీస్ స్టేషన్ కి వస్తే కౌన్సిలింగ్ చేయాల్సి ఉంటుంది. ఒకటి నుంచి మూడుసార్లు కౌన్సిలింగ్ చేసిన తర్వాత భర్త వినకపోతే కేస్ ఎఫ్.ఐ.ఆర్ చేయాల్సి వస్తుంది. ఈ దేశంలో ఉన్న చట్టలన్నీ అమ్మాయిలకు చుట్టలుగా వ్యవహరిస్తున్నాయి. ఇలాంటి కేస్ లలో అమ్మాయిలు చెప్పిందే వేదం, అందుకొరకే 2017 లో గృహింస మరియు వరకట్నం వేధింపుల చట్టం లో సుప్రీం కోర్ట్ భారీగా మార్పులను చేస్తూ దేశవ్యాప్తంగా వాటిని పాటించాలని సూచించింది. భర్తను ఎలాగైనా హింసించాలనే ఉద్దేశంతో ఉన్న అమ్మాయిల మనస్తత్వాన్ని పసిగట్టి ఏదో సహాయం చేస్తాననే వంకతో అందమైన గృహినీలను భర్త నుండి వేరు చేసి మాయమాటలు చెప్పి లోబరుచుకునేవాడు. అలా ఎందరో కాపురాలలో నిప్పులు పోసిన దుర్మార్గుడు. ఈ సంఘటన కూడా అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్ కేంద్రంగా జరిగింది . ఆయన అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్నప్పుడు ఎన్ని ఎఫ్ .ఐ. ఆర్ కేసులు ఆయన సమక్షంలో నమోదు అయ్యాయో? ఏ, ఏ కోర్టుల లో ఏ, ఏ స్థాయిలలో ఆ కేసులు విచారణను ఎదుర్కొంటున్నాయో? అన్ని ఆన్లైన్ లో ఈ కోర్టు పోర్టల్ లో నేను చూస్తూనే ఉన్నాను. ఇది చాలదా సభ్య సమాజానికి సాక్ష్యం ఏమంటారు. ఒక్కో ఎఫ్. ఐ. ఆర్ కేస్ ను నమోదు చేసినప్పుడు నియంతలా వ్యవహరించేవాడు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఉన్నవి, లేనివి, కల్పించి అడ్డమైన సెక్షన్లన్నీ పెట్టి మానవ హక్కులను మంట కలుపుతూ మానవ మృగంలా వ్యవహరించేవాడు. ఈ ఖాకీచకుడు.

2016 లోనే సీ.ఐగా ప్రమోషన్ రావాల్సి ఉండే అయితే ఆ సంవత్సరంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ రావడం వలన ప్రమోషన్ లేట్ అయిపోయింది. ఆ తర్వాత ఆయన అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్ నుంచి టచాపపుత్ర పోలీస్ స్టేషన్ కు సీ.ఐ. గా ప్రమోషన్ మీద వెళ్ళాడు. ప్రస్తుతం ఆయనకు ఏ.సీ.పీ.గా ప్రమోషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. అంతలోనే ఏ.సి.బి కి పట్టు పడడం మనందరికీ తెలిసిందే, అయితే టచపపుత్ర పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సమయంలో బందోబస్తు నేపథ్యంలో అక్కడే పని చేస్తున్న మహిళా కానిస్టేబుల్ పై లైంగిక దాడులకు తెగబడ్డడాని ఆరోపణలు కూడా ఉన్నాయి. కొందరు ధైర్యం చేసి పై అధికారులకు ఫిర్యాదు చేయగా మందలించి వదిలేశారు. అక్కడ నెల వారి వసూళ్ల దందా ను రెట్టింపు స్థాయికి తీసుకువచ్చాడు. దీంతో ఆయనపై పై, పై స్థాయి అధికారులకు గౌరవ భావాలు ఏర్పడ్డాయి. ఎవరి వాటా వారికి నెల కగానే అప్పనంగా ముట్ట చెప్పేవాడు. వసూళ్ల గా వచ్చిన మొత్తం డబ్బు లో దాదాపు 40 శాతం వరకు నొక్కేసేవాడని పోలీస్ డిపార్ట్మెంట్ లో విశ్వసనీయంగా నిఘ వర్గాల సమాచారం. ప్రతి పోలీస్ అధికారిపై ఇంటలిజెన్స్ రిపోర్టు ఉంటుంది. కనీసం ఇప్పటికైనా ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ స్పందించి ఆ రిపోర్ట్ ను బయట పెడితే బాగుంటుంది. పోలీస్ శాఖ వారు బయట పెట్టారు. ఎందుకంటే డిపార్ట్మెంట్ పరువు పోతుందని పై అధికారులు భావిస్తారు. ఆ తర్వాత ఆయన ధర్మపత్ని సొంత ప్రాంతమైన మహబూబ్ నగర్ కు పైరవీ చేయించుకొని పై అధికారుల అండదండలతో ట్రాన్స్ఫర్ మీద వెళ్లిపోయాడు. అక్కడ ఇదే దుకాణం. అయితే మహబూబ్ నగర్ లో మాత్రం అమ్మాయిల జోలికి, అక్రమార్జన జోలికి పోకుండా, కేవలం ల్యాండ్ సెటిల్మెంట్ కేస్ లలో మాత్రమే తల దూర్చేవాడు. ఇప్పటికీ మహబూబ్ నగర్ రూరల్ లో ఆయన పేరు మీదుగా ,ఆయన బినామీల పేరు మిదుగా ఎన్నో ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయి. ఆ తర్వాత గద్వాల్ పట్టణానికి సీ.ఐగా విధులు నిర్వర్తించడానికి ట్రాన్స్ఫర్ మీద వెళ్లిపోయాడు. గద్వాల్ పట్టణంలో దాదాపు రెండు సంవత్సరాలకు పైగా విధులు నిర్వర్తించాడు. సొంత ఊరు వనపర్తి కావడంతో గద్వాల ప్రాంతంలో చుట్టు ముట్టు ఉన్న పల్లెల్లో వీరి రక్త సంబంధీకులు, బంధువులు, ఆయన కులస్తులు, అనేకమంది ఉన్నారు. వాళ్ళు ఎవరైనా కలిస్తే ఏమన్నా పని ఉంటే చెప్పండి నేనున్నాను. మనం,మానం ఒకటి నేను చేసి పెడతానని అపార ప్రగల్భాలు పలికేవాడు. ఈయన గురించి తెలిసిన బందు గణం మాత్రం ఈయనను దగ్గరికి రానిచ్చేవాళ్ళు కాదు. అధికార హోదాను అడ్డుపెట్టుకొని గద్వాల ప్రాంతంలో కూడా అరాచకాలు ,అన్యాయాలు చట్టాన్ని చేతిలోకి తీసుకొని చట్టపరంగా దోపిడీలకు తెగబడ్డాడు. ఆయన గద్వాలలో స్థానికంగా హౌసింగ్ బోర్డులో ఉండేవాడు. ఆ హౌసింగ్ బోర్డులో ఖాలి స్థలాలు ఎవరివి , వాటి రేటెంతా? వాటి యాజమానులెవరు? వారి బినామీలు ఎవరు? అంటూ ఆరా తీసేవాడు. చైతన్యం లేని బడుగు , బలహీన, వర్గాల ప్రజల ప్లాట్ల పైన హుఖుం జారీ చేశాడు. ఇది సహించలేని అమాయక ప్రజలు, ఒకటి రెండు సందర్భాల్లో అక్కడ ఉన్న ప్రజా నాయకులు, సామాజిక సేవా కార్యకర్తలు, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి కూడ చంద్రశేఖర్ గారి భూ కబ్జా భాగోతాలను తీసుకుపోవడం జరిగింది. ఆయన కూడా సున్నితంగా మందలించినట్లు సమాచారం. ఇలాంటి తలనొప్పులు భరించలేని ప్రజా నాయకులు ఈయన ట్రాన్స్ఫర్ కోసం మొర పెట్టుకున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ఏర్పాటు అయిన నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గానికి బదిలీ చేయడం జరిగింది. అయితే ఈ బదిలీ సందర్భంగా నారాయణపేట లోకల్ స్టేషన్ కు సీ.ఐగా బదిలీ కావాలని విశ్వప్రయత్నాలు చేశాడు. ఎందుకంటే అక్కడ ప్రతి వారం దాదాపు 20 కోట్ల వరకు బంగారు, వెండి కొనుగోలు వ్యాపారం జరుగుతుంది. అక్కడి స్థానిక వ్యాపారస్తులు ముంబై మీదుగా వెండి బంగారాన్ని తీసుకువచ్చి నారాయణ పేట లో విక్రయిస్తూ ఉంటారు. కాబట్టి నారాయణ పేట కు ట్రాన్స్ఫర్ చేయించుకుంటే కోట్లలో వసూల్ దందా చేసి సంపాదించుకోవచ్చు అనే దురుద్దేశంతో ఉన్నాడు. అయితే ఆయన ఒకటి తలిస్తే భగవంతుడు ఒకటీ తలచాడు. ఆయన చేసిన పైరవీలన్నీ బుట్ట దాఖలు అయినాయి. దీంతో మక్తల్ కు ట్రాన్స్ఫర్ కావలసి వచ్చింది. ఇక్కడి వరకు కథ సుఖాంతంగా నడిచింది. అసలు ట్విస్ట్ మక్తల్ ప్రాంతానికి ట్రాన్స్ఫర్ అయినప్పుడు బట్ట బయలయింది.తెలంగాణ ప్రాంతంలో గట్టు మండలం తర్వాత రెండవ వెనకబడిన ప్రాంతంగా మక్తల్ నియోజకవర్గాన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. అక్కడ అక్షరాస్యత రేటు చాలా తక్కువ, అమాయక జనాలు, ప్రశ్నించే గొంతులు ఒకటి రెండు ఉన్నప్పటికీ ఈయన చేసే అరాచకాలకు అవి పెద్దగా అడ్డంకి కావనీ భావించాడు. పక్కనే కర్ణాటక రాష్ట్రాన్ని ఆనుకొని ఉన్న భౌగోళిక ప్రాంతం కావడం మరియు కూతవేటు దూరంలో ఉన్న రాయచూర్ ప్రాంతం లాంటి వాటిని స్టడీ చేసి వసూళ్ల పర్వానికి తెర లేపాడు. సహజంగా అక్షరాస్యత లేని ప్రాంతాల్లో మతసామరస్యం ఉండదు, హిందూ, ముస్లిం గొడవలకు ఆజ్యాం పోశాడు అని కూడా చెబుతూ ఉంటారు. ఈ ప్రాంతంలో అరాచకాలు, అన్యాయాలు, దోపిడీలు సర్వసాధారణంగా ఉంటాయి. కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణ ప్రాంతంలోకి ప్రవేశిస్తున్న మద్యం మాఫియా తో చేతులు కలపడం, ఆ ప్రాంతంలో గోవా నుండి సరకు ఏరులై పారుతున్న చూసి చూడనట్టు ఉండడం. మక్తల్ నియోజకవర్గం పక్కనే ప్రవహిస్తున్న కృష్ణా నదిలో సారా ప్యాకెట్లను పడవల ద్వారా నది పరివాహక ప్రాంత గ్రామాలకు రవాణా చేస్తూ ఉండడం, ఆయన దృష్టికి వచ్చినా కూడా మామూళ్ల కోసం, నెల వారి కమిషన్ల కోసం కక్కుర్తి పడడం, స్థానిక రాజకీయ నాయకులతో చేతులు కలపడం, ప్రభుత్వంలో ఉన్న పెద్దల తో నాకు అండ దండాలు ఉన్నాయని గుండా గిరి చేయడం లాంటి అసాంఘిక వాగ్భూషణ భూషణములు వెదజల్లడం, ఆ ప్రాంతంలోని మేధావులైన యువకులు కొందరు ఈయన చేసే అరాచకాలు భరించలేక ఎప్పటినుండో కాపు కాయడం ప్రారంభించారు. ఈ పహారా దాదాపు సంవత్సరం క్రితం నుండి జరిగింది. ఒక కేసు విషయంలో 40 వేలు డిమాండ్ చేసి 20 వేలకు రెండు దఫాలుగా ఒప్పందం కుదుర్చుకొని ఎప్పటిలాగే పరిపాటి గా 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడడం ఊహించలేకపోయాడు. దీని వెనకాల ఎందరో మేధావుల హస్తం, రాజకీయ నాయకుల హస్తం, ఆయన బాధితుల హస్తం, ఉంటుంది అనేది అంచనా వేయలేకపోయాడు. నూనుగు మీసాల నును లేత యువకులు నవ్వుకుంటున్నారు రా! చంద్రశేఖరా! కేవలం 20 వేలకు కక్కుర్తి పడి ఏ.సీ.బీ కి చిక్కావు అంటే రెండు లక్షలు కాదు. ఓ రెండు కోట్లు కాదు. ప్రభుత్వం నీకు రెండు లక్షలకు పైగా శాలరీ ఇస్తుంది. ఏమైనా నిరుద్యోగివా? నీకంటే నిరుద్యోగులు నయం, నయం

వాళ్లు దీనావస్థలో వున్న విలువలతో బ్రతుకు సాగిస్తున్నారు, చూడరా! చంద్రశేఖరా! చూడు. కూడు కోసమా? గూడు కోసమా? గువ్వ కోసమా? పట్టణంలో ప్లాటు కోసమా? విదేశాల్లో జల్సాల కోసమా? స్విస్ బ్యాంకులో ఖాతా కోసమా? జానెడు పొట్ట కోసం! బట్ట కోసం అంటావా? అవి నీకు ఎలాగూ ప్రభుత్వం ఇస్తూనే ఉంది కదరా! ఎందుకోసం? ఎవరికోసం? నన్ను గెలికి అగ్ని లోదించావు, నా నరాలు అనే తీగలను తెంచావు. నాకు నిద్రలేని రాత్రులు ఇచ్చావు. నీతో దాశరథి వలె తిమిరంతో సమరం చేస్తాను. నీవు చేసినా అరాచకాల పైన నేను పోరాడుతను. నీవు సుఖంగా అమ్మాయిలతో కులికావు. నేను భారంగా, భారంతో, దిండును కౌగిలించుకొని పడుకున్నాను. నా వయస్సు, నా మనస్సు, నా ఊహలు, అడియాశలయ్యాయి. దేశం గర్వించదగ్గ గొప్ప రచయితను కావలసిన నన్ను బ్రతికున్న శవాన్ని చేశావు. నేను ఉరి కొయ్యకు వేలడైన సరే నీపై పోరాటం సాగిస్తాను. నాలాంటి బాధితులు ఎందరో వాళ్లందరి ఆర్ధనదాలు విని ఆ దేవుడు ఆలకించాడు. నాకు తెలుసు ఈ వ్యాసం నీకు చేరుతుందని, నీవు చట్ట పరమైన చర్యలు తీసుకుంటా వని, పరువు నష్టం దావ వేస్తావాని, నీకే పరువు పోయే, ఇక నువ్వేంది ఏసేది. పరువు నష్టం ధావ. ఆరు నెలల తర్వాత మళ్లీ వచ్చి దండుకోవడానికి ప్రయత్నం చేస్తే నిన్ను దండించడానికి నేను సిద్ధంగా ఉంటాను. నిన్ను ఎదుర్కోవడానికి నా అక్షరాలనే ఆయుధాలుగా వాడుతను వదలను నిన్ను వదలను నిన్ను చంద్రశేఖరా ?

**(మళ్లీ కలుద్దాం! రెండవ వ్యాసంలో సాక్ష్యధరాలతో మళ్ళీ కలుద్దాం!)**

**ఇక ఈ వ్యాసం సమాప్తం.**

**డా.జి. భాస్కర్ యాదవ్.**
**ప్రొఫెసర్. ఉస్మానియా విశ్వవిద్యాలయం.**
**హైదరాబాద్. తెలంగాణ రాష్ట్రం.**



ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM సోమవారం 24 - 02 - 2025

# శివాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన మాజీ ఉప సర్పంచ్



**వలిగొండ,ఫిబ్రవరి 23 (ప్రజాక్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో శివాలయ పునర్నిర్మాణ మహాకార్యానికి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,గ్రామ మాజీ ఉపసర్పంచ్ జక్కుల నరసింహా యాదవ్ జంగమ్మ దంపతులు రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. ఆదివారం శివాలయ పునర్నిర్మాణం,నవగ్రహ ప్రతిష్టాపన,గణపతి విగ్రహావిష్కరణ,ధ్వజస్తంభ నిర్మాణం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జక్కుల నరసింహా యాదవ్ జంగమ్మ దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నరసింహా యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని,దేవాలయాలు, పాఠశాలలోని మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని తెలియజేశారు.శివాలయం నిర్మాణానికి విరాళం అందజేయడం తన పూర్వజన్మ సుకృతమని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్ రెడ్డి,ప్రముఖ పారిశ్రామికవేత్త,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీఎన్ రెడ్డి. చిట్టెడి వెంకట్రాంరెడ్డి,చిట్టెడి అభితేజ్ రెడ్డి,బండారు నరసింహారెడ్డి,ఆవుల స్వామి, బండి రవికుమార్,కళ్లెం బాల శంకర్,చిలకమర్రి కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మిబండ క్యాంపస్ నారాయణ స్కూల్ లో మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ అవార్డులు.



**ఖమ్మం,ఫిబ్రవరి 23 (ప్రజాక్షేత్రం):**
నారాయణ స్కూల్ జమ్మిబండ క్యాంపస్లో మాస్టర్ ఓరేటర్ పోటీని జరుపుకున్నారు.ఇది విద్యార్థుల అసాధారణమైన పబ్లిక్ స్పీకింగ్ ప్రతిభను హైలైట్ చేసింది.నారాయణ పాఠశాల జమ్మిబండ ఆవరణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఖమ్మంలోని నారాయణ సంస్థల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాంకి మరియు తెలంగాణ స్కూల్స్ ఆర్%వి%డి స్వాతి,లక్ష్మి బహుమతులు ప్రదానం చేశారు.అలాగే పాల్వంచ , సత్తుపల్లి,ఖమ్మం ఓఎన్సీఎస్ , ఖమ్మం ఈఎన్సీఎస్లకు చెందిన 92 మంది అభ్యర్థుల్లో 50 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. గౌరవనీయులైన న్యాయమూర్తుల ప్యానెల్లో న్యాయవాది లలిత,ప్రభుత్వ ఉపాధ్యాయుడు రంజిత్, సౌమ్య మరియు ఇంగ్లీష్ హెచ్ ఓ డి రమేష్ లు ఉన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి , జోనల్ కో ఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయులు రేఖ, అమలోద్భవి, శ్రీనివాస్రెడ్డి , రామ్ మూర్తి,ఏ.ఓ లు నరసింహారావు,కిషోర్, నాగేశ్వరరావు లు ఈ కాంటెస్ట్ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ సంఘటన తన విద్యార్థులలో సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడానికి నారాయణ స్కూల్ యొక్క నిబద్ధతను తెలియజేస్తుంది .

# రాజీవ్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.జీ.వి. ప్రవీణ్ కుమార్ సినీనటి స్వప్న చౌదరి అమ్మినేని.

**-సినీనటి స్వప్న చౌదరికి సత్కారం...**

**ఖమ్మం,ఫిబ్రవరి 23 (ప్రజాక్షేత్రం):**
క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తితో ఆడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో ఆడే విధంగా కృషి చేయాలని ప్రముఖ సినీ నటి స్వప్న చౌదరి అమ్మినేని,ప్రముఖ ఈఎన్ టీ వైద్యులు ఎం జి వి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఆదివారం ఫైనల్ కు చేరిన జట్లలో ఖమ్మం అర్బన్,నేలకొండపల్లి జట్లు తలపడగా ఖమ్మం అర్బన్ జట్టుపై నేలకొండపల్లి జట్టు 19.4 బంతుల్లో 129 పరుగులతో విజయం సాధించిందని, మరోసారి టోర్ణమెం%శీ%ట్ జరిగినపుడు ఖమ్మం జట్టు విన్నర్ స్థానంలో వుండే విధంగా కృషి చేయాలని,గెలుపొందిన విన్నర్, రన్నర్ జట్ల క్రీడాకారులకు వారు దివంగత బాబురావు రోలింగ్ ట్రోఫీని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా డాక్టర్ ఎంజీవి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్రికెట్ రంగమంటే తనకి ఎంతో ఇష్టమని గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీనియర్ క్రికెట్ కోచ్ అనుభవజ్ఞుల ఆధ్వర్యంలో జరిగే టోర్నమెంట్లకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన అన్నారు.అనంతరం సినీ నటి స్వప్న




చౌదరి అమ్మినేని మాట్లాడుతూ.. మన ఖమ్మం జిల్లా ఉద్యమాలకు, కళాకారుల ఘుమ్మం అని,క్రీడాకారులకు కూడా ఖమ్మం వేదిక గా మారిందని, అభివర్ణించారు.తాను కూడా ఖమ్మం బిడ్డనేనని ఇక్కడే చదివానని,ప్రస్తుతం సినిమా రంగంలో,యాంకరింగ్ రంగంలో కొనసాగుతున్నానని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాకు చెందిన క్రికెట్ క్రీడాకారులు భారతదేశ సందర్భంగా ఆడుతూ ఖమ్మంతో పాటు భారతదేశానికి ఖ్యాతిని తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.క్రికెట్ క్రీడను ప్రోత్సహించడంలో కోచ్ మతిన్ ప్రముఖ వైద్యులు ఎంజీవి ప్రవీణ్ కుమార్ సేవలు ప్రశంసనీయమని ఆమె అన్నారు.అనంతరం జర్నలిస్టులు జానీపాషా, టీఎస్ చక్రవర్తి లు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమైన రాజీవ్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ 17వ క్రికెట్ టోర్నమెంట్ సక్సెస్ లో కీలక భూమిక నిర్వాహకులు మహమ్మద్ మతీన్ దేనని వారు అభివర్ణించారు.టోర్నమెంట్ సహకారంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎంజీవి ప్రవీణ్ కుమార్ సహకారం మాటల్లో చెప్పలేనిదని పేర్కొన్నారు. అనంతరం సినీనటి స్వప్న చౌదరి అమ్మినేని కు డాక్టర్ ప్రవీణ్ కుమార్ శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం కోచ్ మతీన్ మహమ్మద్ మతిన్ సినీనటి స్వప్న చౌదరి కు డాక్టర్ ఎంజీవి. ప్రవీణ్ కుమార్ కు జర్నలిస్టులకు ఘనంగా సత్కరించారు.డి వై ఎస్ ఓ తుంబూరు సునీల్ రెడ్డి సహకారం అభినందనీయం అని, అందుకు వారికి వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులు సినీనటి రాకతో హర్షధ్వారాలు చేస్తూ సెల్ఫీలు దిగుతూ అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సిద్దు,అంజలి,ఇబ్రహీం నాగి వెంకటేష్,తిలక్, సతీష్, శోభన్,యువర్ ఎంపైర్లు సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తవ్వకం.... ఇష్టా రాజ్యం...

**నార్కట్ పల్లి ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
నార్కట్ పల్లి మండలంలో ప్రభుత్వ పరంగా చేపడుతున్న పనులు లేవు.. గనుల శాఖ నుంచి మట్టి తవ్వకాలకు అనుమతులు లేవు.. అయినా నిత్యం ఎక్కడో ఒకచోట మట్టి రవాణా జరుగుతూనే ఉంది. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయానికి గండిపడుతుంది. అక్రమంగా తవ్విన మట్టిని రియల్ వెంచర్లకు, ఇతరత్ర పనులకు ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వ లేదా ప్రైవేటు భూముల్లో తక్కువ ధరలకు మట్టితవ్వకాలను చేపడుతూ అమాయకుల వద్ద నుంచి ఒక్కో టిప్పర్ కు 3000 వేల నుంచి 3500 లు దండుకుంటున్నారు. ట్రాక్టర్కు 700 వరకు వసూలు చేస్తున్నారు. నిత్యం ఇలా ఏదో ఒకచోట మట్టి రవాణా జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో మట్టి మాఫియా ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. తమ వ్యాపారాన్ని ఎవరు నియంత్రించలేరనే ధీమా ప్రదర్శిస్తున్నారు.

**నియంత్రణ లేని వేగం.. అధికలోడుతో ఇబ్బందులు..**
మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టర్లు టిప్పర్ల నియంత్రణ లేని వేగంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు అధికలోడు తీసుకురావడంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. మట్టి రవాణా జరిగే ప్రాంతంలో ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రతినిత్యం నార్కట్ పల్లి నుంచి మాండ్ర గ్రామానికి వెళ్లి దారిలో టిప్పర్ల ద్వారా మట్టి రవాణా జరుగుతుంది. అదేవిధంగా గోపాలయపల్లి, ఎనుగులడోరి, పోతినేని పల్లె, ఔరవాణి గ్రామాల నుంచి మట్టి రవాణా



జరుగుతుంది. సామాన్యులు అధికారులకు ఫిర్యాదులు చేసిన పెద్దగా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవేళ అధికారులు వాహనాలను పట్టుకున్నప్పటికీ ఏదో ఒక రాజకీయ నాయకుడి ప్రమేయంతో వదిలేస్తున్నారని ఆరోపణలు సైతం వస్తున్నాయి. మట్టి రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**మచ్చుకైనలేని అనుమతులు..**
ఇంత పెద్ద మొత్తంలో మట్టి రవాణా జరుగుతున్నప్పటికీ ఎక్కడ కనీస అనుమతులు కూడా కనిపించడం లేదు. గనుల శాఖ ద్వారా అనుమతులు తీసుకుంటే టన్నుకు 20 రూపాయల వరకు చెల్లించాల్సి వస్తుంది. ఇలా చెల్లించడం ద్వారా ప్రభుత్వానికి రాబడి వస్తోంది. కానీ అలాంటి అనుమతులు ఏమీ లేకుండానే నిత్యం విచ్చలవిడిగా మట్టి రవాణా జరుగుతుంది. ఇకనైనా అధికారులు దృష్టి సారించి అక్రమ మట్టి రవాణాను అడ్డుకోవాలని కోరుతున్నారు.

# బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. చేపలకు ఫుల్ గిరాకీ..



**ముషీరాబాద్, ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చేపల అమ్మకాలకు గిరాకీ పెరిగింది. ముషీరాబాద్ చేపల మార్కెట్ ఆదివారం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. నగర నలుమూలల నుంచి జనం చేపలు కొనుగోలు చేయడానికి రావడంతో చేపల మార్కెట్ రద్దీగా మారింది. మాములు రోజుల్లో 40 టన్నుల వరకు అమ్మకాలు సాగించే వ్యాపారులు ఆదివారం ఒక్క రోజు దాదాపు 60 టన్నుల చేపల విక్రయాలు జరిపినట్లు చెప్పున్నారు. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చేపల కొనుగోలుకు గిరాకి పెరగడంతో వ్యాపారులు రేట్లు పెంచారు. మామూలు రోజుల్లో రవ్వ కిలో రూ. 140 ఉండగా ప్రస్తుతం రూ. 160 నుండి రూ. 180కి పెంచారు. అదేవిధంగా బొచ్చ కిలో రూ. 120 ఉండగా నేడు రూ. 140, కొర్రమీను మామూలు రోజుల్లో రూ. 450 ఉండగా ఆదివారం రూ. 550, రొయ్యలు రూ. 300 ఉండగా ఇవాళ రూ. 350 పలికినట్లు చేపల వ్యాపారులు చెప్పున్నారు. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చేపల కొనుగోలుకు జనం ఆసక్తి చూపడంతో వ్యాపారులు ధరలు పెంచారు. చేపలు కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున జనం రావడంతో మార్కెట్ పరిసరాలు రద్దీగా మారాయి. ముషీరాబాద్, సాగర్లాల్ ఆసుపత్రి, రాంనగర్, పార్శిగుట్ట మార్గాల వైపు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్ 2003 బ్యాచ్ రీయూనియన్

**-ఐఎఫ్హెచ్ఈ క్యాంపస్, శంకర్పల్లి, హైదరాబాద్లో ఘనంగా నిర్వహించిన వేడుక**

**శంకర్ పల్లి ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్ (ఐబీఎస్) 2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల రీయూనియన్ ఆదివారం ఇక్ఫాయ్ క్యాంపస్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతదేశంలోని 15 రాష్ట్రాలతో పాటు యుఎస్, యుకె, సింగపూర్, దుబాయ్ వంటి అంతర్జాతీయ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 100 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రస్తుతం వీరు గ్లోబల్ కార్పొరేట్ కంపెనీలలో ప్రముఖ పదవులను అధిరోహించడంతో పాటు, కొందరు సక్సెస్ఫుల్ ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగారు. ఈ వేడుకకు ఇక్ఫాయ్ రిజిస్ట్రార్ డా. ఎస్. విజయలక్ష్మి, ఏఆర్ సి డీన్ ప్రొఫెసర్ జి.కె. శ్రీకాంత్, డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎస్. వేణుగోపాల్ రావు, డీన్ ప్రొఫెసర్ డి. సతీష్, ఎస్ఎస్ డి జాయింట్ రిజిస్ట్రార్ మధుసూదన్ రావు అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిలబెట్టిన ముఖ్యాంశం ప్రఖ్యాత పూర్వ విద్యార్థులు డా. మహేష్ భాంగ్రియా, ఉపేంద్ర ధర్మాధికారి లాంచ్ చేసిన రెండు పుస్తకాలు. డా. భాంగ్రియా తన పుస్తకం 'కార్పొరేట్



అడ్వెంచర్స్' ను ఆవిష్కరించగా, ఉపేంద్ర ధర్మాధికారి 'ది ప్రిన్సెస్ ఇన్ బ్లాక్' అనే పుస్తకాన్ని విడుదల చేశారు. పూర్వ విద్యార్థులు విశ్వవిద్యాలయాన్ని భవిష్యత్తులో కూడా మద్దతుగా నిలిచే విధంగా తమ నిబద్ధతను మరింత బలంగా వ్యక్తీకరించారు. 2003 బ్యాచ్ విజయగాథను, ప్రపంచవ్యాప్త ప్రభావాన్ని ప్రతిబింబించిన ఈ కార్యక్రమం అందరికీ మధుర జ్ఞాపకంగా నిలిపింది.

# గాంధీ భవన్ మెట్లు ఎక్కితేనే బోనస్ డబ్బులు జమ

**నల్లగొండ ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
శాలిగౌరారం మండలం అంబారిపేటకు చెందిన రైతు తోట యాదగిరి ఖాతాలో ఎట్టకేలకు సన్న ధాన్యం బోనస్ డబ్బులు జమయ్యాయి. తనకు రైతు రుణమాఫీ కాలేదని, బోనస్ డబ్బులు కూడా పడలేదని శుక్రవారం యాదగిరి ఏకంగా హైదరాబాద్లోని కాంగ్రెస్ కార్యాలయం గాంధీ భవన్ మెట్లపై ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. తనను జైల్లో పెట్టినా సరే తనకు రావాల్సిన రుణమాఫీ, బోనస్ డబ్బులు ఇచ్చే వరకు అక్కడి నుంచి వెళ్ళేది లేదని భీష్మించారు. అయితే యాదగిరి ఆవేదన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. యాదగిరికి రావాల్సిన బోనస్ డబ్బుల గురించి ఇన్నాళ్లు పట్టించుకోని ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దిగింది. శనివారం ఆగమేఘాల మీద బోనస్ డబ్బులు ఖాతాలో జమ చేసింది. ఇదే విషయాన్ని రైతు తోట యాదగిరి ధ్రువీకరిస్తూ సన్న ధాన్యానికి బోనస్ డబ్బులు పడ్డాయని తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. రుణమాఫీ ఇంకా కాలేదని




ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తీరుతానని స్పష్టం చేశాడు. అయితే గాంధీ భవన్కు వస్తే తప్పా.. బోనస్ డబ్బులు ఇవ్వరా అంటూ..? మిగతా రైతులు ప్రశ్నిస్తునారు. ఇప్పటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ. 47 కోట్ల వరకు బోనస్ డబ్బులు పెండింగ్లో ఉన్నట్లు సమాచారం.

### నిజామాబాద్ జిల్లాలో దారుణం

# అక్కాచెల్లెళ్లపై సామూహిక లైంగిక దాడి

**ధర్పల్లి ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):**
నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని దుబ్బాక ధనంబండ తండా అటవీ ప్రాంతంలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు సామూహిక లైంగిక దాడికి గురయ్యారు. ధర్పల్లి ఎస్సై జాడి రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన నలుగురు యువకులు నిజామాబాద్ పరిసర ప్రాంతానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెలును పరిచయం చేసుకుని ధనంబండ తండా నల్లగొండ నరసింహస్వామి ఆలయ సమీపానికి తీసుకొచ్చారు. వారిలో చెల్లెలుకు మద్యం తాగించి అఘాయిత్యానికి ఒడిగట్టారు. అక్క వారిని ప్రతిఘటించి అక్కడి నుంచి పరుగున రోడ్డుమీదకు వచ్చి కేకలు వేసింది. రోడ్డు వెంట వెళ్తున్న స్థానికులు గమనించి గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి



చేరుకుని బాధితులను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. బాధిత మహిళలు పూర్తిగా కోలుకున్న తరువాత వివరాలు తెలుస్తాయని ఎస్సై వెల్లడించారు. కాగా నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# కోహ్లీ శతకం..
# భారత్ ఘన విజయం

## పాక్‌కు రెండో ఓటమి.. సెమీస్ ఆశలు గల్లంతు





ఆహా ఏమా పోరు! చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ సమరం అభిమానులను మరోమారు అలరించింది. కోట్లాది మంది జనాలు ప్రత్యక్షంగా వీక్షించిన పోరులో దాయాది పాక్‌పై భారత్‌దే పైచేయి అయ్యింది. ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీలో పాక్‌ను పాతరేస్తూ టీమ్‌ఇండియా విజయపతాకాన్ని ఎగురవేసింది. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో పాక్‌ను కట్టడి చేసిన భారత్.. దుబాయ్‌లో భారీ విజయంతో మెగాటోర్నీలో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. కుల్దీప్, హార్దిక్ వికెట్ల వేటతో పాక్ 241 పరుగులకే పరిమితమైంది. లక్ష్యఛేదనలో కెప్టెన్ రోహిత్‌శర్మ ఆదిలోనే నిష్క్రమించినా విరాట్ కోహ్లీ విశ్వరూపం చూపించాడు. ప్రియమైన ప్రత్యర్థి పాక్ పాలిట సింహస్వప్నంలా నిలుస్తూ సూపర్ సెంచరీతో కదంతొక్కాడు. పాక్ పేస్ త్రయం అఫ్రిదీ, నసీమషా, రవూఫ్‌ను చీల్చిచెండాడుతూ బెబ్బులిలా గర్జించాడు. శ్రేయాస్ అయ్యర్, గిల్ అండగా విలువైన భాగస్వామ్యాలు నెలకొల్పుతూ భారత చిరస్మరణీయ విజయంలో కీలకమయ్యాడు. ఈ క్రమంలో వన్డేల్లో 14 వేల పరుగుల మైలురాయిని సగర్వంగా ముద్దాడి తనకు తిరుగలేదని చాటిచెప్పాడు. మొత్తంగా ఏడేండ్ల క్రితం లండన్‌లో ఎదురైన ఓటమికి దుబాయ్‌లో ప్రతీకారం తీర్చుకున్న భారత్..చాంపియన్స్ ట్రోఫీ నుంచి పాక్‌ను అనధికారికంగా సాగనంపింది.

**దుబాయ్ :** ఐసీసీ టోర్నీలలో పాకిస్థాన్‌ను చిత్తుచేసే అలవాటును కొనసాగిస్తూ దాయాదుల పోరులో మరోసారి భారత్‌దే పైచేయి. టోర్నీలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో రిజ్వాన్ సేనకు ఘోర పరాభవం. ఆల్‌రౌండ్ షో తో పాక్‌ను 6 వికెట్ల తేడాతో మట్టికరిపించిన టీమ్‌ఇండియా.. సెమీస్ బెర్తును ఖాయం చేసుకోగా వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడి ఆతిథ్య పాక్.. టోర్నీ నుంచి నిష్క్రమించింది! పాకిస్థాన్‌తో మ్యాచ్ అంటేనే రెచ్చిపోయే ఆడే రన్‌మిషీన్, ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లీ (111 బంతుల్లో 100 నాటౌట్, 7 ఫోర్లు) అజేయ శతకంతో చెలరేగి మరో మరుపురాని ఇన్నింగ్స్ ఆడటంతో పాక్ నిర్దేశించిన 242 పరుగుల లక్ష్యాన్ని భారత్ 42.3 ఓవర్లలోనే పూర్తిచేసింది. కోహ్లీతో పాటు శ్రేయస్ అయ్యర్ (67 బంతుల్లో 56, 5 ఫోర్లు, 1 సిక్స్), శుభ్‌మన్ గిల్ (52 బంతుల్లో 46, 7 ఫోర్లు) రాణించారు. మొదట బ్యాటింగ్ చేసిన పాక్.. సౌద్ షకీల్ (76 బంతుల్లో 62, 5 ఫోర్లు), కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ (77 బంతుల్లో 46, 3 ఫోర్లు) ఆదుకోవడంతో పోరాడగలిగే స్కోరును సాధించింది. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ (3/40), హార్దిక్ పాండ్యా (2/31), జడేజా (1/40) పాక్‌ను కట్టడిచేశారు. కోహ్లీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

**కోహ్లీ కమాల్ :**

ఐసీసీ టోర్నీలలో తనకెంతో ఇష్టమైన ప్రత్యర్థి అయిన పాకిస్థాన్‌తో మ్యాచ్ అంటేనే రెచ్చిపోయే కోహ్లీ.. కీలక పోరులోనూ దానిని కొనసాగించాడు. రోహిత్ నిష్క్రమణ తర్వాత వచ్చి ఆరంభంలో గిల్‌కు అండగా నిలిచిన విరాట్.. హరీస్ 13వ ఓవర్లో తనదైన ట్రేడ్ మార్క్ కవర్ డ్రైవ్ బౌండరీలతో పరుగుల వేటకు శ్రీకారం చుట్టాడు. గిల్ ఔట్ అయినా శ్రేయస్ అండగా అతడు కళాత్మకమైన ఆటతీరుతో విజయతీరాలకు చేర్చాడు. కోహ్లీని ఔట్ చేయడానికి రిజ్వాన్.. పదే పదే బౌలింగ్ మార్పులు చేసినా ఫలితం లేకుండా పోయింది. గత మ్యాచ్‌లో స్పిన్ ఆడేందుకు ఇబ్బందులు పడ్డ కోహ్లీ.. ఈ మ్యాచ్‌లో అబ్రర్, ఖుష్‌దిల్‌లను మాత్రం ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొన్నాడు. ఒక్కోపరుగు కూడగడుతూ శ్రేయస్, విరాట్.. స్కోరుబోర్డును లక్ష్యం దిశగా నడిపించారు. 27వ ఓవర్లో నసీమ్ తొలి బంతిని బౌండరీకి తరలించడంతో కోహ్లీ హాఫ్ సెంచరీ పూర్తయింది. శ్రేయస్ కూడా దూకుడు పెంచి.. అఘా బౌలింగ్‌లో 102 మీటర్ల భారీ సిక్సర్ బాదాడు. 63 బంతుల్లో అర్ధ శతకం సాధించిన శ్రేయస్‌ను ఖుష్‌దిల్ 39వ ఓవర్లో ఔట్ చేశాడు. కానీ అప్పటికే భారత విజయం ఖరారైంది. హార్దిక్ (8) విఫలమైనా కోహ్లీకి అండగా అక్షర్ (3 నాటౌట్) నిలబడ్డాడు. కాగా 42వ ఓవర్లో భారత విజయానికి 10 పరుగులు అవసరం కాగా కోహ్లీ కూడా 90లలోకి రావడంతో అతడి శతకం పూర్తవుతుందా? లేదా? అని అభిమానుల్లో టెన్షన్ మొదలైంది. కానీ ఖుష్‌దిల్ 43వ ఓవర్లో సింగిల్‌తో పాటు మూడో బంతికి బౌండరీ బాదిన కోహ్లీ.. వన్డేలలో 51వ, మొత్తంగా 82వ శతకాన్ని పూర్తిచేయడమే గాక భారత్‌కు అపురూప విజయాన్ని అందించాడు.

**నత్తకు నడక నేర్పినట్టుగా..**

మందకొడి పిచ్‌పై తొలుత టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ ఆరంభంలో ఫర్వాలేదనిపించినా వరుస ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోవడంతో నెమ్మదిగా ఆడింది. బాబర్ ఆజమ్ (26 బంతుల్లో 23, 5 ఫోర్లు) గత మ్యాచ్‌తో పోల్చితే కాస్త వేగంగానే ఆడినట్టు కనిపించాడు.



ఇమామ్ ఉల్ హక్ (10)తో కలిసి అతడు మొదటి వికెట్‌కు 41 పరుగులు జోడించాడు. కానీ బౌలింగ్ మార్పుగా వచ్చిన హార్దిక్.. తన రెండో ఓవర్లో బాబర్‌ను పెవిలియన్‌కు పంపడంతో పాక్ వికెట్ల పతనం మొదలైంది. ఆ మరుసటి ఓవర్లో ఇమామ్‌ను అక్షర్ తన అద్భుత త్రో తో రనౌట్ చేయడంతో పాక్ రెండో వికెట్ కోల్పోయింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన షకీల్-రిజ్వాన్ ద్వయం ఎట్టిపరిస్థితుల్లోనూ వికెట్‌ను కాపాడుకోవాలనే పట్టుదలతో ఆడటంతో పరుగుల రాక మందగించింది. మొదటి 10 ఓవర్లలో 52/2గా నిలిచిన పాక్.. స్పిన్నర్ల ఎంట్రీతో 11-20 ఓవర్ల మధ్య చేసిన స్కోరు 27 పరుగులే.

కుల్‌దీప్, అక్షర్, హర్షిత్, జడేజా కట్టుదిట్టంగా బంతులేశారు. స్పిన్నర్లు రాణించడంతో రోహిత్ కూడా పేసర్ల కంటే వారితోనే ఎక్కువ ఓవర్లు వేయించి పాక్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. ఫలితంగా 26వ ఓవర్‌లో గానీ పాక్ వంద పరుగుల మార్కును అందుకోలేకపోయింది. షకీల్ సింగిల్స్‌తో స్ట్రైక్ రొటేట్ చేసినా రిజ్వాన్ మాత్రం డిఫెన్స్‌కే ప్రాధాన్యమిచ్చాడు. 63 బంతుల్లో షకీల్ అర్ధ శతకం పూర్తయింది. వంద పరుగుల భాగస్వామ్యం పూర్తిచేసుకున్న రిజ్వాన్-షకీల్ జోడీని ఎట్టకేలకు అక్షర్ విడదీశాడు. అతడు వేసిన 34వ ఓవర్లో ముందుకొచ్చి ఆడబోయిన రిజ్వాన్.. క్లీన్‌బౌల్డ్ అవడంతో 104 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులో కుదురుకున్న షకీల్.. హార్దిక్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయి డీప్ మిడ్ వికెట్ వద్ద అక్షర్ పట్టిన క్యాచ్‌తో నిష్క్రమించాడు. జడేజా.. తయ్యబ్ తాహిర్‌ను బౌల్డ్ చేశాడు. కుల్‌దీప్ 43 ఓవర్లో అఘా సల్మాన్ (19), షహీన్ షా అఫ్రిది (0)ని ఔట్ చేసి పాక్‌ను దెబ్బతీశాడు. ఆఖర్లో ఖుష్‌దిల్ (39 బంతుల్లో 38, 2 సిక్సర్లు) ఆ జట్టుకు పోరాడగలిగే స్కోరును అందించాడు.

### గిల్ జిగేల్

ఛేదించాల్సిన లక్ష్యం చిన్నదే అయినప్పటికీ పిచ్ స్పందిస్తున్న తీరు, గత మ్యాచ్‌లో భారత బ్యాటింగ్‌తో ఛేదన అంత సులువు కాదనే అనిపించింది. కానీ అందుకు భిన్నంగా భారత ఇన్నింగ్స్ సాగింది. సారథి రోహిత్ శర్మ (15 బంతుల్లో 20, 3 ఫోర్లు, 1 సిక్స్) నసీమ్ షా రెండో ఓవర్లోనే 4, 6తో ఇన్నింగ్స్‌ను దూకుడుగానే ఆరంభించాడు. గిల్ కూడా షహీన్ మూడో ఓవర్లో రెండు బౌండరీలు కొట్టాడు. కానీ షహీన్ 5వ ఓవర్లో నాలుగో బంతిని బౌండరీకి తరలించిన హిట్‌మ్యాన్.. ఐదో బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. సారథి ఔట్ అయినా కోహ్లీ అండతో గిల్ రెచ్చిపోయాడు. షహీన్‌ను లక్ష్యంగా చేసుకున్న అతడు.. 7వ ఓవర్లో మూడు ఫోర్లు బాదాడు. రెండో బౌండరీని స్ట్రైట్ డ్రైవ్‌తో బౌండరీకి పంపించాల్సిన తీరు సచిన్‌ను గుర్తుచేసింది. మొదటి పవర్ ప్లేలో భారత్ ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేస్తే అందులో గిల్‌వే సగం. కోహ్లీతో కలిసి రెండో వికెట్‌కు 69 పరుగులు జోడించిన గిల్.. అర్ధ సెంచరీ ముంగిట అబ్రర్ 17వ ఓవర్లో బౌల్డ్ అయ్యాడు.

1 ఈ మ్యాచ్‌లో రెండు క్యాచ్‌లు పట్టడంతో భారత్ తరఫున వన్డేలలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన ఆటగాళ్లలో కోహ్లీ (157).. మాజీ సారథి మహ్మద్ అజారుద్దీన్ (156)ను అధిగమించాడు. అంతర్జాతీయ స్థాయిలో జయవర్దనే (218), పాంటింగ్ (160) కోహ్లీ కంటే ముందున్నారు. ఐసీసీ టోర్నీలలో భాగంగా పాకిస్థాన్‌తో ఆడిన 18 ఇన్నింగ్స్‌లలో కోహ్లీ 4 శతకాలు, 3 అర్ధ సెంచరీలు సాధించాడు.

**సంక్షిప్త స్కోర్లు :**

**పాకిస్థాన్:** 49.4 ఓవర్లలో 241 ఆలౌట్ (షకీల్ 62, రిజ్వాన్ 46, కుల్‌దీప్ 3/40, హార్దిక్ 2/31)బీ

**భారత్:** 42.3 ఓవర్లలో 244/4 (కోహ్లీ 100 నాటౌట్, శ్రేయస్ 56, షహీన్ 2/74, అబ్రర్ 1/28)

**స్టేడియం ఫుల్**

చాంపియన్స్ ట్రోఫీలో మ్యాచ్‌లను మైదానాలకు ప్రత్యక్షంగా వచ్చి చూసేవారు లేక పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)తో పాటు ఐసీసీ ఆందోళన చెందుతున్న వేళ దాయాదుల పోరుకు మాత్రం దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం పూర్తిగా నిండిపోయింది.

### కోహ్లీ 14 వేలు

వన్డేలలో కోహ్లీ 14వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. మ్యాచ్‌లో 12 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అతడు ఈ ఘనత సాధించాడు. ఈ జాబితాలో సచిన్ (18,426), కుమార సంగక్కర (14,234) మాత్రమే కోహ్లీ కంటే ముందున్నారు. అంతర్జాతీయంగా అత్యధిక వేగంగా ఈ రికార్డును అందుకున్న తొలి క్రికెటర్ కోహ్లీనే. 287 ఇన్నింగ్స్‌లలోనే కోహ్లీ ఈ రికార్డు సాధిస్తే సచిన్ 350 ఇన్నింగ్స్, సంగక్కర 378 ఇన్నింగ్స్‌లలో 14వేల మైలురాయిని దాటారు.

# పాక్‌తో మ్యాచ్‌లో చెత్త రికార్డు సాధించిన షమీ



దుబాయ్: ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ ఓ చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ నెల 20వ తేదీన బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో షమీ అద్భుత ప్రదర్శన చేశాడు. ఐదు వికెట్లు పడగొట్టి.. బంగ్లా బ్యాట్స్‌మెన్లకు చుక్కలు చూపించాడు.

అయితే ఈ మ్యాచ్‌లో మాత్రం షమీ కాస్త తడబడ్డాడు. తొలి ఓవర్‌లోనే ఐదు వైడ్లు వేసి.. ఇన్నింగ్స్ ఆరంభ ఓవర్లోనే అత్యధికంగా ఐదు అదనపు పరుగులు సమర్పించుకున్న రెండో బౌలర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో జింబాబ్వే బౌలర్ టినాషే మొదటి స్థానంలో ఉన్నాడు. 2004లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇతను ఏకంగా ఏడు వైడ్ బాల్స్ వేశాడు.

ఇక భారత్, పాక్ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో పాకిస్థాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే హార్థిక్ పాండ్య వేసిన 8వ ఓవర్‌లో బాబర్ ఆజామ్(23) రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరగా.. ఆ తర్వాతి ఓవర్‌లోనే మరో ఓపెనర్ ఇమామ్ రనౌట్ అయ్యాడు. దీంతో కష్టాల్లోపడ్డ జట్టును కెప్టెన్ రిజ్వాన్‌తో కలిసి షకీల్ ఆదుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో షకీల్(54) అర్థ శతకం నమోదు చేయగా.. రిజ్వాన్ 42 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. ప్రస్తుతం 32 ఓవర్లు ముగిసేసరికి పాకిస్థాన్ 2 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది.

# ప్రపంచ రికార్డు సృష్టించిన విరాట్ కోహ్లీ..!

## సచిన్ రికార్డును అధిగమించిన పరుగుల యంత్రం..!

మిండియా ఆటగాడు విరాట్ కోహ్లీ వన్డేల్లో 14వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. వన్డేల్లో వేగంగా 14వేల పరుగులు చేసిన క్రికెటర్‌గా ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. కోహ్లీ 287 వన్డే ఇన్నింగ్స్‌లో 14వేలు పూర్తి చేసి.. టీమిండియా దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించాడు. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్తాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ చేసి.. ఈ మైలురాయిని అందుకున్నాడు. హారిస్ రవూఫ్ బోలింగ్‌లో ఫోర్ కొట్టిన విరాట్.. టీమిండియా మాజీ ప్లేయర్ సచిన్, శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కరను అధిగమించాడు. సచిన్ టెండూల్కర్ 350 వన్డేల్లో ఈ ఘనత సాధించాడు. విరాట్ 287 వన్డేల్లోనే ఈ ఘనతను అందుకున్నాడు. వన్డేల్లో 14వేల కంటే ఎక్కువ పరుగులు చేసిన మూడో ఆటగాడిగా విరాట్ నిలిచాడు. వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ సచిన్ రికార్డులకెక్కాడు. 463



వన్డేల్లో 44.8 సగటుత 18,426 పరుగులు చేశాడు. ఇందులో 49 సెంచరీలు, 96 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కర 404 వన్డేల్లో 42 సగటుతో 18,048 పరుగులు చేశాడు. ఇందులో 25 సెంచరీలు, 93 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. విరాట్ కోహ్లీ మొత్తం 299 మ్యాచుల్లో 57.8 సగటుతో 14వేల పరుగులు చేశాడు. ఇందులో 50 సెంచరీలు, 73 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.




ప్రజాక్షేత్రం
సోమవారం 24 - 02 - 2025





# ఆకట్టుకుంటున్న ఆటిట్యూడ్ స్టార్ 'రెడ్డి మామ' సాంగ్

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ నటిస్తున్న కొత్త సినిమా 'బరాబర్ ప్రేమిస్తా'. ఈ చిత్రానికి సంపత్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ నిర్మిస్తున్నారు. మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘనా ముఖర్జీ హీరోయిన్ గా నటిస్తోంది. అర్జున్ మహీ ("ఇష్టంగా" ఫేమ్) ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఇది వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో అంచనాల్ని పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ మాస్ బీట్ సాంగ్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు  రిలీజ్ చేశారు. 'రెడ్డి మామ' అంటూ హుషారుగా సాగే ఈ పాటను సురేష్ గంగుల రచించారు. నకాష్ అజీజ్, సాహితి చాగంటి ఆలపించగా.. ఆర్‌ఆర్ ధృవన్ మంచి ఊపున్న బీట్‌ను అందించారు. ఇన్ స్టంట్ చార్ట్ బస్టర్‌గా ఈ పాట ఉందని దిల్ రాజు మెచ్చుకున్నారు. చిత్రయూనిట్‌కు ఆయన ఆల్ ది బెస్ట్ తెలిపారు. త్వరలోనే రిలీజ్ కాబోతోన్న ఈ చిత్రానికి వైఆర్ శేఖర్ కెమెరామెన్‌గా, బొంతల నాగేశ్వర్ రెడ్డి ఎడిటర్‌గా పని చేశారు.

# భవనంలో ఒంటరిగా యువతి..

## హారర్ సినిమాను మించి సస్పెన్స్

ప్రస్తుతం హారర్, సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తుంది. భాషతో సంబంధం లేకుండా ఇలాంటి జానర్ చిత్రాలు చూసేందుకు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. అనుక్షణం థ్రిల్లర్ విజువల్స్.. ఊహించని ట్విస్టులు.. సస్పెన్స్ ఉండే చిత్రాలకు ఫాలోయింగ్ రోజు రోజుకీ పెరుగుతుంది. ఈ క్రమంలోనే అటు ఓటీటీల్లో ఇలాంటి సినిమాలకు ఆదరణ కనిపిస్తుంది. అందుకే ఇప్పుడు మిమ్మల్ని ఆశ్చర్యపరిచే అలాంటి ఓ సినిమా కథ గురించి తెలుసుకుందాం. ఈ సినిమా దక్షిణాది నుంచి అత్యుత్తమ చిత్రాలలో ఒకటి. ఒక యువతి ఒంటరిగా భవనంలో నగ్నంగా చిక్కుపోతుంది. ఆమె అక్కడి నుంచి బయటపడాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. కానీ ఆమె ఎలా బయటపడుతుంది.. ? అదే ఆమె ముందున్న పెద్ద ప్రశ్న. అసలు ఆమె ఎవరు ? ఆ భవనంలోకి ఎలా వెళ్లింది.. ? ఊహించని పరిస్థితిలో ఎందుకు ఉండిపోయింది.. ? అనేది తెలియాలంటే ఈ సినిమాను చూడాల్సిందే. ఈ సౌత్ యాక్షన్ థ్రిల్లర్ సినిమా పేరు ఆడై. ఈ సినిమా స్త్రీ స్వాతంత్ర్యం తిరుగుబాటు ధోరణి, దానితో వచ్చే బాధ్యతలను తెలియజేస్తుంది. ఈ సినిమా కథ మొత్తం కామిని అనే అమ్మాయి చుట్టూ తిరుగుతుంది. ఆమె జీవితంలో ఎప్పుడూ భిన్నమైన మార్గాన్ని ఎంచుకుంటుంది. రాజీపడని, స్వార్థపరురాలైన అమ్మాయి. ఆమె తన తండ్రితో నివసిస్తుంది . చిన్న వయసులోనే తల్లి మరణిస్తుంది. కామిని ఒక టీవీ ఛానల్‌లో పనిచేస్తుంది. అక్కడ ఆమె సాహసోపేతమైన , సామాజిక సమస్యల ఆధారంగా కార్యక్రమాలను నిర్మిస్తుంది. ఆమె ప్రవర్తన, నిర్భయ స్వభావం చాలా మందిని బాధపెడుతుంది. స్నేహితులతో కలిసి రాత్రి పార్టీ చేసుకున్న తర్వాత, ఆమె ఉదయం భవనంలో ఒంటరిగా ఉంటుంది. ఆమె అక్కడికి ఎలా చేరుకుందో ఆమెకు ఏమీ గుర్తు ఉండదు. అనుక్షణం ఊహించని ట్విస్టులు.. థ్రిల్లింగ్ సస్పెన్స్ తో సాగే ఈ సినిమా ఇప్పుడు ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతుంది. ఇందులో అమలా పాల్ కథానాయికగా నటించింది. ఇందులో ఆమె పాత్రకు విమర్శలు ఎదుర్కొంది. కానీ తన నటనతో ప్రశంసలు సైతం అందుకుంది.

# అదిరిపోయే డ్యాన్స్ సాంగ్



విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో కిషోర్ అన్నపురెడ్డి నిర్మాతగా ఎన్ఐకె స్టూడియోస్ ఇన్ అసోసియేషన్ విత్ అభిషేక్ పిక్చర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'నాగబంధం'. ఈ సినిమా భారీ సెట్‌లో హీరో విరాట్ కర్ణ, హీరోయిన్స్ నభా నటేష్, ఐశ్వర్యమీనన్‌పై గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో అదిరిపోయే డ్యాన్స్ సాంగ్ షూటింగ్ జరుగుతోంది. ప్యాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ నానక్ రామ్ గూడ రామానాయుడు స్టూడియోలో జరుగుతోంది. హీరో విరాట్ కర్ణ, హీరోయిన్స్ నభా నష్, ఐశ్వర్య మీనన్‌పై ఓ గ్రాండ్ సాంగ్‌ని షూట్ చేస్తున్నారు. ఈ సాంగ్ కోసం ఓ భారీ సెట్ నిర్మించారు. మ్యూజిక్ డైరెక్టర్ అభే ఓ బ్లాక్ బస్టర్ నెంబర్‌ను కంపోజ్ చేశారు. కాలభైరవ, అనురాగ్ కులకర్ణి, మంగ్లీ ఆలపించిన ఈ సాంగ్‌కి కాసర్ల శ్యామ్ అద్భుతమైన లిరిక్స్‌ని రాశారు. కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య మాస్టర్ డ్యాన్స్ మూమెంట్స్ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయి. నాగబంధం సినిమా 2025లో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఏకకాలంలో పాన్ ఇండియా లెవెల్‌లో విడుదల కానుంది.



# లుక్స్‌తోనే భయపెట్టిన తమన్నా.. ఉత్కంఠంగా 'ఓదెల 2' టీజర్

'ఓదెల రైల్వేస్టేషన్' (2021)కి సీక్వెల్‌గా 'ఓదెల 2'తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా ప్రధాన పాత్రలో నటించగా, హెబ్బా పటేల్, వశిష్ఠ  కీలక పాత్రలు పోషిస్తున్నారు.  తొలి భాగాన్ని తెరకెక్కించిన అశోక్ తేజయే రెండో భాగానికి కూడా దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్‌పై డి. మధు నిర్మిస్తున్న ఈ చిత్రంలో తమన్నా..నాగసాధు పాత్రలో నటిస్తోంది.  తాజాగా ఈ సినిమా టీజర్ ని మహాకుంబమేళాలో విడుదల చేశారు మేకర్స్. నాగసాధు పాత్రలో తమన్నా నటన అదిరిపోయింది. ఉత్కంఠ రేకెత్తించే సీన్లలో టీజర్‌ని కట్ చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్స్‌కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఇక ఇప్పుడు విడుదలైన టీజర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచేసింది.



# 'భైరవం' థీమ్ సాంగ్ రిలీజ్

అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్, టీజర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో 'భైరవం'మూవీపై హ్యూజ్ బజ్ నెలకొంది అని మేకర్స్ తెలిపారు. విజరు కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. శుక్రవారం మేకర్స్ 'భైరవం' థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. మహా శివరాత్రి శుభ సందర్భంగా విడుదలైన ఈ పాట ఆధ్యాత్మిక శక్తి, డైనమిక్ ఫోర్స్ బ్లెండ్‌తో అదిరిపోయింది. శ్రీచరణ్ పాకాల వండర్, భక్తి రెండింటి కలయికతో సాంగ్ రూపొందించారు. చైతన్య ప్రసాద్ రాసిన సాహిత్యం, శివుని దైవిక సారాన్ని అందంగా ప్రజెంట్ చేసి, లోతుగా ప్రతిధ్వనించే ఎమోషన్స్‌ని అందించింది. ఈ పాటకు శంకర్ మహదేవన్ అద్భుతమైన వోకల్స్ గొప్ప శక్తిని నింపింది. బెల్లంకొండ శ్రీనివాస్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇస్తూ, ఫియర్, స్ట్రెంత్ రెండింటినీ కనబరిచారు. తన పాత్ర శివ తాండవం ప్రేరణ స్ఫూర్తితో మెస్మరైజ్ చేస్తోంది. ఆలయం ముందు చిత్రీకరించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మహా శివరాత్రి ఉత్సవాలు ఇప్పటికే ప్రారంభమవుతున్నందున, ఈ పాట 'భైరవం' పై అంచనాలను మరింత పెంచింది. సమ్మర్ స్పెషల్‌గా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330